

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 26-8-2025 పేజీలు: 21

## భీమిలిలో మానవ మృగం...!

7వ పేజీలో

●మైనర్ బాలిక పై ఆటో డ్రైవర్ అత్యాచారం.! ●ఒకే వారం లో వరుసగా భీమిలీ లో అనేక పాక్సో కేసులు నమోదు ●అత్యాచారలకు అడ్డగా మారిన భీమిలీ ●అవగాహన ప్రచారం లేకపోవడంతో అమాయక బాలికలకు కన్నీళ్లు ●న్యాయస్థానలు శిక్షలు వేస్తున్న మరని మృగాలు

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో) భీమిలి



2వ పేజీలో

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

## అధ్యయనం పేరుతో విహారయాత్ర

●ఉత్తర భారత పర్యటనకు కార్పొరేటర్లు ● జైపూర్, జ్యోద్‌పూర్, జైసల్మేర్, ఉదయ్‌పూర్‌కు 118 మంది వార్డు సభ్యులు, అధికారులు●10 రోజుల పాటు అక్కడ నగర పాలక సంస్థల్లో అభివృద్ధి కార్యక్రమాలపై అధ్యయనం ●ఇందుకోసం రూ.1.54 కోట్లు ప్రజా ధనం ఖర్చు ● మరోవైపు అధ్యయన యాత్ర కోసం కార్పొరేటర్లు భారీగా వసూళ్లు



## కిక్కు పేరుతో ఖాకీల పైసా వసూళ్లు..?

● ఆరిలోవ పోలీస్ స్టేషన్లో అవినీతి జలగలు.! ● ఒంటరి వ్యక్తులను, జంటలను టార్గెట్ చేస్తున్న పోలీసులు ●ఋషి కొండ బీచ్‌లో మందుబాబుల నుండి 1000 రూపాయల మింగేసిన ఇద్దరు కానిస్టేబుల్..!

2వ పేజీలో



●బెదిరించి, భయపెట్టి అక్రమ వసూళ్లు ●అరిలోవ లో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ ఉన్న లేనట్లే..! ●ఆరోపణలు ఉన్న సిబ్బంది పై ఎస్టి సీఐ,ఏసిపి మౌనం!! ●సిపి దృష్టికి వెళ్లకుండా ప్రయత్నాలు ●ఆరిలోవ పోలీసులపై బాధితుల ఆగ్రహం!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)



7వ పేజీలో

## జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

## జోనల్ కమిషనర్ అధికార దురాహంకారం



● పారిశుద్ధ్య దళిత డ్రైవర్ పై దాడి ●ఆందోళనకు దిగిన సిపిఎం నాయకులు, వాహన డ్రైవర్లు ●రాజీ కుదిర్చిన పోలీసులు..? ● జోనల్ కమిషనర్ పై కేసులు నమోదు చేయాలని డిమాండ్



2వ పేజీలో

# కిక్కు పేరుతో ఖాకీల పైసా వసూళ్లు..!!

**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

నగరంలోని ఆరిలోవ పోలీసుల తీరు మారడం లేదు.ఇక్కడ పని చేస్తున్న పోలీసు అధికారులపై ఎప్పుడు విమర్శలు రావడం సర్వసాధారణమై పోయింది. ఈ పోలీస్ స్టేషన్ అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది!!

ఇక్కడ పనిచేసే పోలీసులు బాగా లంచాలకు అలవాటు పడటంతో ప్రతి చిన్న కేసులోనూ భారీగా డబ్బులు గుంజుకుంటున్నారు.అటు స్టేషన్ లోనూ ఇటు బయట కూడా దండాలు మొదలు పెట్టేసారు.గతంలో చాలాసార్లు ఈ పోలీస్ స్టేషన్ పై సిపి కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.సున్నితంగా మందలించారు.అయినప్పటికీ ఇక్కడ పోలీసులలో మార్పు అనేది కనిపించలేదు.పోలీసు ఉద్యోగం అంటే జనాలను భయపెట్టి అక్రమంగా డబ్బులు వసూలు చేయడమే అన్నట్లు తమ విధులు నిర్వహిస్తున్నారని ఇప్పుడు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.అంతేకాకుండా స్టేషన్ ఖర్చులకోసం నెల మామూలు కూడా కొందరు వద్ద వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి..తమకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి స్థానిక ప్రజలు భయపడుతున్నారు అంటే అక్కడ పోలీసులు తీరు ఎలా ఉందో అర్థమవుతుంది.

వచ్చిన లంచాలలో స్టేషన్ సిబ్బంది వాటాలు పంచుకోవడంతో అక్కడ ఏం జరిగినా సరే బయటికి రాకుండా జాగ్రత్త పడుతున్నారు.స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు కూడా ఈ స్టేషన్లో జరిగే వ్యవహారాలన్నీ తెలిసినప్పటికీ కూడా చోద్యం చూస్తూ ఉన్నారు.ఇక్కడ స్టేషన్ తీరుపై సీపీకి ఫిర్యాదు చేసేందుకు స్పెషల్ బ్రాంచ్ పోలీసులు వెనకడుగు వేస్తున్నారు.

స్పెషల్ బ్రాంచ్ పోలీసులు కూడా ఆరిలోవ పోలీసులతో చేతులు కలపడంతో ఈ స్టేషన్ సిబ్బంది చేస్తున్న అరాచకాలకు అడ్డే లేకుండా పోతుందని స్థానిక ప్రజలు మండి పడుతున్నారు.

**టూరిస్ట్ ప్రదేశంలో పోలీసుల హల్ చల్..?**

రిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల టూరిస్ట్ ప్రదేశాలలో పోలీసులు హల్చల్ చేస్తున్నారు.ఎవరైనా జంటగా కనిపించిన లేదా మద్యం సేవిస్తూ కనిపించిన వారిని బెదిరించడం, భయపెట్టడం చేస్తున్నారు.కేసులు రాసి స్టేషన్ లో పెడదామంటూ హెచ్చరిస్తూ వారి నుంచి భారీగా డబ్బులు గుంజుతున్నారను!

డబ్బులు ఇవ్వలేని పక్షంలో వారి వద్ద ఉన్న వాహనాలను లేదా సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుంటామని భయపెడు తున్నారు.దీంతో భయపడిన కొందరు బాధితులు పోలీసుల టార్చర్ నుంచి తప్పించుకోవాలని వాళ్ళు డిమాండ్ చేసిన మొత్తాన్ని వారి చేతుల్లో పెడుతూ అక్కడ నుంచి వెళు తున్నారు.

**టూరిస్ట్ దగ్గర దోపిడి..?**

అరిలోవ ఖాకీలు పైసా వసూళ్లకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.కింద స్థాయి నుండి పై స్థాయి వరకు బాధితుల నుండి బాదుడే బాదుడు.మందుబాబులు దొరికారు అంటే ఇక పండగే పండగ..తాజాగా బయట ఊరు నుండి వచ్చి ఋషి కొండ బీచ్ సమీపంలో ఒక వ్యక్తి మద్యం సేవిస్తూ దొరకడంతో రూ.1000 లు ఇద్దరు కానిస్టేబుల్ అడ్డంగా మింగేశారు..?మందుబాబులు దొరికితే బెదిరించి వసూళ్లు చేయడం సర్వసాధారణం అయిపోయింది.లొంగక పోతే సెల్ ఫోన్లు,బైక్ లు తీసుకోవడం స్టేషన్ చుట్టూ తిప్పి తిప్పి..బాధితులు దారికి వచ్చిన తర్వాత వేలల్లో వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.డబ్బులు ఇవ్వలేకఇప్పటికి సెల్ ఫోన్లు కోసం అనేకమంది బాధితులు పడిగాపులు కాస్తున్నారు.ప్రతి కానిస్టేబుల్ బాధితుల నుండి సెల్ ఫోన్లు తీసుకోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పోలీసు చట్టం ప్రకారం కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ వరకు సెల్ ఫోన్ లు తీసుకొనే అధికారం లేదు.

**కక్ష సాధింపు చర్యలు..**

ఒకవేళ బాధితులు తమకు తెలిసిన వారి ద్వారా

రికమండేషన్ చేస్తే బాధితుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.మీ స్టేషన్లో ప్రధానంగా ఒక కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్స్ మీద పలు ఆరోపణలు ఉన్నాయి.ఇక్కడ సిబ్బంది అవినీతి కి రింగ్ మాస్టర్ గా స్టేషన్ రైటర్ వ్యవహరిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. విశాఖ పోలీసు శాఖను ప్రక్షాళన చేసే దిశగా సిపి వ్యవహరిస్తుంటే అందుకు విరుద్ధంగా పోలీస్ స్టేషన్ల సిబ్బంది వ్యవహరిస్తున్నారు.అవినీతికి పాల్పడకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని అలాగే విద్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదు అంటూ సిపి హెచ్చరిస్తున్న అతని మాట పట్టించుకోకుండా ఆరిలోవ పోలీసులు వ్యవహరిస్తున్నారు.

**?అరిలోవ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఉన్న లేనట్లే!!**

ఇక్కడ పనిచేస్తున్న స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గతంలో అక్కడే పని చేస్తున్న ఇద్దరు అధికారుల దగ్గర పని చేయడంతో ఈ స్టేషన్ సిబ్బంది చేస్తున్న అవినీతికి కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఎస్బి హెడ్ కానిస్టేబుల్ ఇక్కడ పోలీసులతో చేతులు కలిపి తను కూడా వారు చేస్తున్న అక్రమాలకు వంత పాడుతున్నారని పెద్ద ఎత్తున ఇప్పుడు ఆరోపణలు వస్తున్నాయి!!

ప్రస్తుతం అయితేఅరిలోవ పోలీసు స్టేషన్ లో విచ్చలవిడిగా అవినీతి రాజ్యమేలుతుందనే చెప్పవచ్చు.స్టేషన్ రోడ్డు కల్వర్టు నిర్మాణం విషయం లో ఓ పెద్ద అధికారి లక్షల్లో మింగేసారని ఆరోపణలు కూడా వచ్చాయి.తెలిసిన ఎమ్మెల్యే అండదండలు ఉండడంతో సీపీ అరిలోవ పోలీసు సిబ్బందిపై చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారని విమర్శలు కూడా ఉన్నాయి.స్పెషల్ బ్రాంచ్ లోనే అవినీతి విచ్చలవిడిగా ఉండడంతో స్టేషన్ పై దృష్టి లోపం లోపించినట్లు తెలుస్తుంది.తాజాగా ఋషి కొండ ఘటన వెలుగులోకి రావడంతో నేడు అరిలోవ పోలీసుల పనితీరు తేటతెల్లమైంది!

**అవినీతికి అడ్డాగా అరిలోవ పోలీసు స్టేషన్..**

విశాఖ నగరంలోని పలు పోలీస్ స్టేషన్ లు అవినీతికి అడ్డాగా మారాయి.ఇందులో ఆరిలోవ పోలీస్ స్టేషన్ ముందు వరుసలో ఉందని చెప్పుకోవచ్చు.ఎవరినైనా బెదిరించి వారి వద్ద నుంచి భారీగా డబ్బులు వసూలు చేయడంలో ఇక్కడ పోలీసు సిబ్బంది బాగా ఆరితేరిన పలువురు బాధితులు చెబుతున్నారు. అక్కడ అధికారుల బరితెగింపు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అత్యధికంగా ఇక్కడ బ్రోకర్లే తిష్ట వేసి కూర్చుంటున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే కేసులను బట్టి ఆ కేసులను సెటిల్మెంట్ చేస్తే వచ్చే ఆదాయాన్ని చూసుకొని బ్రోకర్లు పోలీసులు చేతులు కలిపి సివిల్ కేసులను కూడా సెటిల్మెంట్లు చేస్తున్నారు.ఇలా ఒకటా రెండా చెప్పుకుంటూ పోతే అనేక ఆరోపణలు ఇక్కడ పోలీసులపై ఉన్నాయి.చాలామంది స్థానిక ప్రజలు అలాగే బాధితులు ఇక్కడ పోలీసులు చేస్తున్న అవినీతి అక్రమాలపై మండిపడు తున్నారు.ఇప్పటికైనా నగర పోలీసు కమిషనర్ అరిలోవ పోలీసులపై దృష్టి సారించింది తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# అధ్యయనం పేరుతో విహార యాత్ర

**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో**

అధ్యయనం పేరుతో మరోసారి విహార యాత్రకు చెక్కేయాలని జీవీఎంసీ కార్పొరేటర్లు సిద్ధమవుతున్నారు. ఈసారి ఉత్తర భారతదేశంలో పలు నగరాల్లో అధ్యయనం పేరుతో ఎంజాయ్ చేయడానికి ఉవ్విల్లూరుతున్నారు. సరిగ్గా పర్యాటకానికి అనుకూలంగా ఉన్న నవంబర్‌లోనే దీనికి ముహూర్తాన్ని ఖరారు చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఏటా జీవీఎంసీలోనే అధ్యయన యాత్ర పేరిట ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. కార్పొరేటర్ల రవాణా, వసతి ఖర్చులు మొత్తం జీవీఎంసీ భరిస్తుంది. అయితే ఈ యాత్ర పేరుతో కార్పొరేటర్లు వసూళ్ల తెరలేపారు. విహార యాత్రలో ఇతరత్రా కోసం అవసరమైన నిధులు సమకూర్చాలని వార్డుల్లో ఉన్న అధికారులు, కాంట్రాక్టర్లకు టార్గెట్లు ఫిక్స్ చేశారు. ఇప్పుడు ఇదే నగరంలో హాట్ టాపిక్‌గా మారింది.

**ఉత్తరంలో అధ్యయనం..**

**ఖర్చు రూ.1.54 కోట్లు**

అధ్యయనం పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేసేందుకు కార్పొరేటర్లు సిద్ధమైపోయారు. గతంలో వైసీపీ అనుసరించిన విధానాలనే ప్రస్తుతం కూటమి కార్పొరేటర్లు సైతం అమలు చేస్తున్నారు. ఇప్పటికే కార్పొరేటర్లు రెండు సార్లు అధ్యయన యాత్ర పేరిట విహారాలకు వెళ్లారు. పేరుకు అధ్యయన యాత్ర అయినప్పటికీ కుటుంబసభ్యులను వెంట తీసుకువెళ్లి విహారయాత్ర మాదిరిగా గడిపి వచ్చారు. కనీసం తమ పర్యటనలో అధ్యయనం చేసిన ప్రాజెక్టులు, పథకాల గురించి ఒక్కమాట కూడా ఎవరూ, ఎప్పుడూ మాట్లాడిన దాఖలాలు లేవు.

తాజాగా మరోసారి కార్పొరేటర్ల అధ్యయన యాత్రకు కార్పొరేటర్లు సిద్ధమయ్యారు. ఈసారి ఉత్తర భారతదేశంలో పలు పర్యాటక ప్రాంతాలను అధ్యయన యాత్రకు ఎంచుకున్నారు. జైపూర్, జోద్‌పూర్, జైసల్మేర్, ఉదయ్‌పూర్‌లలో చక్కర్లు కొట్టాలని నిర్ణయించారు. కార్పొరేటర్లతో పాటు అధికారులు మొత్తంగా 118 మంది ఈ టూర్‌కు వెళ్లనున్నారు. ఇందుకోసం జీవీఎంసీ నుంచి రూ.1.54 కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు చేయనున్నారు.

ఇందుకు సంబంధించి ఇటీవలే జరిగిన కౌన్సిల్‌లో ఈ నిధులకు ఆమోద ముద్ర వేశారు. ఇప్పటికే అనేకసార్లు కార్పొరేటర్లు అధ్యయన యాత్ర పేరుతో రూ.కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారు. కానీ ఆ యాత్రల తర్వాత ఇప్పటి వరకు అక్కడి అభివృద్ధి ప్రాజెక్టులు, పనులు అమలు చేసిన దాఖలాలు లేవు. అయినప్పటికీ అధ్యయనం పేరుతో మరోసారి విహార యాత్రకు రూ.కొటిన్నర ఖర్చుకు సిద్ధమైపోయారు. పాలకవర్గం పదవీ కాలం సమీపిస్తున్న నేపథ్యంలో.. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా.. తమ సదరాలను తీర్చుకోవాలని భావిస్తున్నారు.

**అధికారులు, కాంట్రాక్టులకు టార్గెట్లు..**

అధ్యయన యాత్రకు వెళుతున్నాం. జీవీఎంసీ కేటాయించే మొత్తం టిక్కెట్లు, హోటల్ బిల్లుకే సరిపోతాయి. అదనపు ఖర్చులకు డబ్బులు అవసరం. మీ వాటాగా ఎంతో కొంత ఇవ్వండి' అంటూ కొందరు కార్పొరేటర్లు అప్పుడే వార్డులో అధికారులు, కాంట్రాక్టర్లకు టార్గెట్లు ఇచ్చేశారన్న వార్తలు వినిపిస్తున్నాయి.

దీంతో ఆ నిధులను సమకూర్చేడానికి వారు తలలు పట్టుకుంటున్నారు. వైసీపీ హయాంలో ఇదే పరిస్థితి ఎదుర్కొన్నామని, కూటమి ప్రభుత్వంలో కూడా అదే ధోరణి కొనసాగుతోందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

జీవీఎంసీలో తప్పితే రాష్ట్రంలో మిగిలిన కార్పొరేషన్లలో ఎక్కడా కార్పొరేటర్లంతా మూకుమ్మడికిగా అధ్యయన యాత్రలకు వెళ్లిన దాఖలాలు లేవు. ఒకవైపు జీవీఎంసీ రూ.కోటిన్నర ఖర్చు చేస్తున్నప్పటికీ.. ఇతరత్రా ఖర్చు కోసం రూ.లక్షలకు, రూ.లక్షలు ఎక్కడ నుంచి తీసుకురావాలని కాంట్రాక్టర్లు కిందా మీదా పడుతున్నారు.

## జోనల్ కమిషనర్ అధికార

# దురాహంకారం

**భీమిలీ ఆగస్టు25 మేజర్ న్యూస్**

జీవీఎంసీ లో పనిచేస్తున్న కొందరు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ,అహంభావంతో ప్రవర్తిస్తున్నారు.కింద స్థాయి ఉద్యోగుల పట్ల, సిబ్బంది పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ వారిని అవమానించే విధంగా ప్రవర్తిస్తున్నారు.తాము ఉన్నత స్థాయి అధికారులు మని దురహంకారంతో మిడిసిపోతున్నారు. నోరును అదుపులోకి పెట్టుకోలేక పోతున్నారు. సహనంతో ఉండలేకపోతున్నారు. నలుగురితో మంచిగా ఉంటూ కింద సిబ్బందితో ఎటువంటి సమస్యలు లేకుండా పనులు చేయించుకోవలసిన అధికారులు అహంకార మదం చూపిస్తూ మరింతగా రెచ్చిపోతున్నారు.తాజాగా సోమవారం పారిశుద్ధ్య వాహన దళిత డ్రైవర్ పై జీవీఎంసీ జోన్ వన్ జోనల్ కమిషనర్ నూరు జారడమే కాకుండా భౌతిక దాడికి పాల్పడ్డారు.బాధ్యత రాహిత్యంగా ప్రవర్తించారు.బహిరంగంగా నలుగురు చూస్తూ ఉండగా ఆ దళిత డ్రైవర్ పై దుర్భాషలాడుతూ చేయి చేసుకున్నారు.అందరి ముందు జోనల్ కమిషనర్ తనపై దాడి చేయడానికి తట్టుకోలేని ఆ డ్రైవర్ అవమాన భారంతో కుంగిపోయాడు.విషయం తెలిసిన సిపిఎం నాయకులు రంగంలోకి దిగి బాధితుడుకి అండగా నిలిచి జోనల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.పారిశుద్ధ్య వాహన డ్రైవర్ల అందరూ ఈ ఆందోళనకు తమ మద్దతు తెలియజేశారు.సొంత శాఖలోని సిబ్బందిపై జోనల్ కమిషనర్ వ్యవహరించిన తీరు పట్ల పలు విమర్శలు వస్తున్నాయి.తాను ఉన్నత ఉద్యోగిని అనే అహంభావంతో కిందిస్థాయి సిబ్బంది పట్ల చులకన భావంతో చూడటం వారిని వేధించడం చేస్తూ ఉండటంపై పలువురు సిబ్బంది



మండిపడుతున్నారు. అయితే ఈ విషయం స్థానిక పోలీసుల వరకు వెళ్లడంతో విషయం మరింత పెద్దది కాకుండా చూసేందుకు పోలీసులు ప్రయత్నించారు.తప్పు చేసిన కమిషనర్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కమిషనర్ కి అనుకూలంగా వ్యవహరిస్తూ రాజీ చేసేలాగా వ్యవహరించారు.గత్యంతరం లేక రాజీకి కమిషనర్ రావడంతో విషం ఇక్కడితో సద్దుమణికింది.

**? కమిషనర్ దుందుడుకు వ్యవహారం..?**

ఇక్కడ కమిషనర్ పై ఎన్నో ఆరోపణలు వచ్చాయని సిపిఎం నాయకులు చెబుతున్నారు.ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న తీరుపై మండిపడుతున్నారు. అతను వల్ల ఏ రోజు కూడా, ఏ కార్మికులకు కూడా ఎటువంటి మంచి జరగలేదని ఆరోపిస్తున్నారు.కాసులకు కక్కుర్తి పడి ఉన్నత స్థాయి వర్గాలకు వంత పాడుతూ రెండు చేబులా సంపాదిస్తున్నారని తెలియజేస్తున్నారు.విషయం ఇంత జరిగినప్పటికీ కూడా స్థానిక పోలీసులు జోనల్ కమిషనర్ కి అనుకూలంగా వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు!!

జోనల్ కమిషనర్ పై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.




## రెల్లలపాలెం గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని డోలీతో నిరసన



**వి మాడుగుల, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** చీడికాడ మండలంలో కోనాం పంచాయితీలో రెల్లలపాలెం ఆదివాసి గిరిజన గ్రామానికి వాలాబు నుండి రెల్లలపాలెం వరకు రోడ్డు సదుపాయం కల్పించాలని ఆదివాసి గిరిజనులు డోలీలతో సోమవారం వినూత్న నిరసన చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి. ఇరట.నరసింహమూర్తి మాట్లాడుతూ చీడికాడ మండలంలో కోనాం పంచాయతీలో ఆదివాసి గిరిజన గ్రామమైన రెల్లలపాలెం గిరిజన గ్రామానికి దేవరపల్లి మండలం వాలాబు పంచాయితీ వాలాబు నుండి రెల్లలపాలెం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని 3 కిలోమీటర్లు దూరం అని 4 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అధికారులు ప్రతిపాదనలు కలెక్టర్ గారికి పంపించారు కానీ ఇదివరకు రోడ్డు మంజూరు అవలేదు గిరిజనులు వాపోయారు గిరిజన కుటుంబాలు కోనాం సంతకి రావడానికి సుమారు పది కిలోమీటర్లు కాలినడకన నడిచి నిత్యవసర వస్తువులు కొనుక్కుని భుజాలపై తలపై మోసుకుని కాలినడకన వెళ్ళవలసి వస్తుందని ముసలివారు గర్భిణీ స్త్రీలు అనేకమైన తీవ్రఇబ్బందులు పడుతున్నారు అని ప్రభుత్వాలు మారినా మా గిరిజన గ్రామానికి మార్పు రాలేదని అన్నారు మరిన్ని తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు జిల్లా కలెక్టర్ ఎంపీడీవో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే రెల్లలపాలెం గిరిజన గ్రామానికి వాలాబు నుండి రోడ్డు సదుపాయం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారాని నరసింహమూర్తి తెలిపారు ఈ కార్యక్రమంలో కోమటి.గంగరాజు కోట.దేముడు. సోమల. సూర్యనారయణ. దేముడమ్మ. దాయిరి.భవాని గ్రామస్తులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల కేసులో అధ్యాపకుడి అరెస్ట్...

## ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు




**పరవాడ, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైంగిక వేధింపులు కు పాల్పడుతున్న అధ్యాపకుడి ని స్థానిక పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. జూనియర్ కళాశాలలో చదువుతున్న ఓ బాలిక పట్ల అధ్యాపకుడు శ్రీధర్ అనుచితంగా వ్యవహరించడంతో బాలిక తల్లిదండ్రులకు తెలుపగా వారు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ కేసు విషయమై ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన విద్యాశాఖలో అలజడి సృష్టించింది. కెమిస్ట్రీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ అనే అధ్యాపకుడు తరచూ ఓ బాలికను లైంగికంగా వేధిస్తున్నాడని రెండు రోజుల క్రితం పరవాడ పోలీసులకు ఫిర్యాదు అందింది. అధ్యాపకుడు ప్రవర్తన పై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాలికల పట్ల ఆ అధ్యాపకుడు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతర కరంగా ఉందని పోలీసుల విచారణలో తేలింది. ఓ మహిళ హోం మంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగటం పలువురు దిగ్బ్రాంతి వ్యక్తం చేస్తున్నారు . ఈ ఘటనను మహిళా సంఘాలు ఖండించాయి. నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని మహిళా సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పరవాడ సిఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో కేసు విచారణ జరిపిన ఎస్సై లక్ష్మి ఫోక్సో చట్టం కింద నిందితుని పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడును అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. కాగా పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో ఇలాంటి ఘటన జరగడం స్థానికంగా సంచలనం కలిగిస్తుంది. ఈ ఘటనపై కూటమి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడుని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు. మరో వైపు పరవాడ జూనియర్ కాలేజీ లో జరిగిన ఘటన విషయంలో మరింత లోతుగా విచారణ నిర్వహించి మిగిలిన విద్యార్థులతో అధ్యాపకులు వ్యవహరిస్తున్న తీరును పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.

# స్ఫూర్తి దాయకం 2025-26 పోస్టర్ ఆవిష్క[illegible]



**అనకాపల్లి ప్రతినిధి,ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** విద్యార్థులలో స్ఫూర్తిదాయకం పెంపొందించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్ను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ సోమవారం ఆవిష్కరించారు. 2025 26 సంవత్సరమునకు ప్రతి ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల నుండి ఎక్కువ సంఖ్యలో స్ఫూర్తిదాయకంగా వచ్చేలా తగు సూచనలు చేయవలసిందిగా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తిదాయకం పోస్టర్ విషయాలను జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు మాట్లాడుతూ 2022 - 23 సంవత్సరములకు సంబంధించి 1300 ప్రాజెక్టులకు గాను 126 జిల్లా స్థాయిలోనూ 13 ప్రాజెక్టు రాష్ట్రస్థాయిలోనూ ఒక ప్రాజెక్టు జాతి స్థాయిలను ఎంపిక అయ్యాయని అన్నారు. 23 - 24 సంబంధించి 133 ప్రాజెక్టులో గాను 135 జిల్లా స్థాయిలోనూ 24-25 సంవత్సరము సంబంధించి 1550 ప్రాజెక్టులకు 151 జిల్లా స్థాయిలో ఎంపికైనట్లు తెలిపారు వీటికి సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రాజెక్టులు ఎంపిక త్వరలో జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, ఏపీ ఆర్ ఎస్ కన్వీనర్ ,ట్రైబల్ వెల్ఫేర్ డిడి ,జిల్లా సైన్స్ అధికారి డి కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరి నాయకుల నుండి

# మా కొండలను చెట్లను కాపాడండి మహాప్రభు!

### ఎం జగన్నాధపురం ప్రజలు ఆవేదన అర్థం చేసుకోండి అధికారులారా..



**అచ్చుతాపురం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండలంలో గల ఎం జగన్నాధపురం గ్రామాన్ని ఇదివరకే కలెక్టర్ దత్తత గ్రామంలో గ్రావెల్ మాఫియా చెట్లను కూడా బ్రతకనివ్వలేదు ఎంత ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న సంబంధించిన అధికారులు మాత్రం కళ్ళు మూసుకుని మౌనం పాటిస్తున్నారు. దీని వెనుక ఉన్న అసలు కారణం ఏమిటా అని గ్రామ ప్రజలు లబోదిబో అంటున్నారు. మహానుభావులారా మా కొండ ను కాపాడండి అంటూ వేడుకుంటున్నా గ్రామ ప్రజలు పగలు అభివృద్ధి పేరుతో గ్రావెల్ తవ్వకాలు రాత్రులు కూటమి నాయకులు అండదండతో గ్రావెల్ తరలిస్తున్నారు అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధించిన అధికారులకు ఫోన్లో చేసిన ఎత్తకపోవడం విడ్డూరం దీనిపై తగు చర్యలు తీసుకునే అధికారులు అచ్చుతాపురం మండలంలో ఎప్పుడు వస్తారా అని మండల ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు. అచ్యుతాపురం కలెక్టర్ దత్తత గ్రామంలో అక్రమంగా గ్రావెల్ రవాణా బహిరంగంగా కొనసాగుతోంది. పగటి పూటనే లారీతో కొండల నుంచి గ్రావెల్ తీసుకెళ్తూ కనిపిస్తున్నా, స్థానిక అధికారులు మాత్రం ఈ దందాపై కనీసం శ్రద్ధ చూపడం లేదు. గ్రామస్తులు చెబుతున్నట్లు, కొండలు క్రమంగా తొలగిపోతున్నాయని, ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పరిసరాల పర్యావరణం దెబ్బతింటున్నా, ఉన్న చెట్లను కూడా తీసేస్తున్నారు ప్రభావవంతమైన చర్యలు లేకపోవడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోంది. ప్రజలు డిమాండ్ చేస్తూ, అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకుని ఈ అక్రమ రవాణాను ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

## కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**విశాఖపట్నం/పరవాడ, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉచితంగా వినాయక మట్టివిగ్రహాలను కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముకుందరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ వినాయక మట్టి విగ్రహాలనే పూజకు ఉపయోగించాలని తాము కోరుతున్నామని అన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో అనేకచోట్ల మట్టి విగ్రహాల పంపిణీ చేస్తున్నామని వీటిని ప్రజలు తీసుకోవాలని కోరారు.




# ఎరువులు అక్రమంగా నిల్వ ఉంచితే చర్యలు



**నెల్లిమర్ల, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** ఎరువులు అక్రమంగా నిల్వలు ఉంచినా అధిక ధరలకు విక్రయించినా చర్యలు చేపడతామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సెంట్ ఏజీ ఎం సురేష్ కుమార్ హెచ్చరించారు. నెల్లిమర్ల పట్టణంలోని ఎరువుల షాపులను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. చీపురుపల్లి ఏడీఏ కోటేశ్వరరావు, నెల్లిమర్ల ఏఓ శ్రీలక్ష్మితో కలిసి ఆయన మన గ్రోమోర్, శ్రీనివాస్ ట్రేడర్స్ షాపుల్లో నిల్వలను తనిఖీ చేశారు. రికార్డులను సరిచూశారు. అంతా సక్రమంగా ఉన్నట్లు గుర్తించామని ఏజీ సురేష్ కుమార్ తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ కథ అడ్డం తిరిగింది.!

## కోర్టును ఆశ్రయించిన కొండలావేరు ఫీల్డ్ అసిస్టెంట్.! ఉపాధి అధికారులకు నోటీసులు. ఖంగు తిన్న అధికారులు.!



**మెరకముడిదాం ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ అధికారులు ఇటీవల సస్పెండ్ చేసిన కొండలావేరు ఫీల్డ్ అసిస్టెంట్ కోర్టును ఆశ్రయించాడు. తన తప్పు లేకుండా తొలగించారని కోర్టు నోటీసులును అధికారులకు పంపించాడు. ఇది తెలిసి ఉపాధి హామీ పథకం అధికారుల కు గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లు అయింది. సస్పెండ్ కాబడిన కొండలావేరు ఫీల్డ్ అసిస్టెంట్ తనను అకారణంగా సస్పెండ్ చేశారని కోర్టుకు వెళ్ళడం ఇప్పుడు మండలంలో చర్చనీయాంశం అయింది. దీంతో ఉపాధి హామీ అధికారులుకు కోర్టు నోటీసులు వచ్చినట్లు విశ్వస సమాచారం ద్వారా తెలిసినది. ఈ పరిణామంతో ఉపాధి హామీ పథకం అధికారులు ఖంగు తిన్నారు. ఈ వార్త తెలుసుకొన్న అధికారులు ఇప్పుడు ఉన్న తలనొప్పులు చాలవా! అంటూ నిట్టూర్చుతున్నారు. దీంతో ఈ సస్పెన్షన్ అన్నది" ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డెత్" అన్న సామెతల తయారైంది. ఇంకా అర్థం అయ్యేటట్లు చెప్పాల్సి వస్తే" వ్రతం చెడినా ఫలితం దక్క లేదన్న మాట." ఎక్సపర్టలతో ఈ సస్పెన్షన్ ఆపరేషన్ నిర్వహించినా, ఎక్కడో తేడా కొట్టిందని ఉపాధి హామీ ఉద్యోగుల నుండే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా కోర్టుకు ఇక్కడ ఉపాధి హామీ అధికారులు ఇచ్చే సమాధానం కోసం మిగిలిన బాధిత ఫీల్డ్ అసిస్టెంట్ లు కొందరు ఇదే బాటలో వెళ్లేందుకు ఎదురు చూస్తున్నారు. మండలంలో ఏ ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ కు అన్యాయం జరిగిన కోర్టును ఆశ్రయించడానికి ఇకపై "సిద్ధం"అవుతున్నారు." అడుసు తొక్క నేల కాలు కడగ నేల" అంటూ ఉపాధి హామీ అధికారులు పై నెటిజన్లు సెటైర్లు, మీద సెటైర్లు వేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు చెప్పినదాని కల్లా తలూపితే, అధికారులు కోర్టులు చుట్టూ ఇక తిరగాల్సిందేనన్న తత్వం ఇకపై నైనా మండల ఉపాధి హామీ అధికారులకు బోధ పడుతుందో ! లేదో ! వేచి చూడాల్సిందే.

## వరిపంట లైన్ సోయింగ్ ద్వారా అధిక పంట దిగుబడి




**బాడంగి, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** మండలంలోని కోడూరు గ్రామంలో రైతు ఎం.బంగారు నాయుడు పొలంలో ఒక ఎకరా విస్తీర్ణంలో వరి పంటకు లైన్ సోయింగ్ విధానం సోమవారం అమలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్-టు వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వరి నారు చిగురులను బేజామృతంతో విత్తన శుద్ధి చేసి, క్వాలిటీ ఘన జీవామృతం వాడుతూ తూర్పు-పడమర దిశల్లో లైన్లు వేసి నాట్లు వేశారు.లైన్ సోయింగ్ పద్ధతిలో పంట పెంచడం వల్ల పంటకు గాలి, వెలుతురు సమృద్ధిగా లభిస్తాయి. తద్వారా తెగుళ్ల సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే పిలకలు బాగా పడటం వల్ల పంట దిగుబడి పెరుగుతుంది. అంతేకాకుండా నారు తక్కువ అవసరం అవుతుంది, రైతుల శ్రమ కూడా తగ్గుతుంది అని సత్యనారాయణ రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి సభ్యురాలు ఎం.సుభద్ర, రైతులు, మహిళా రైతులు, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

## - ఎంపీ కలిశెట్టి, మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు



**నెల్లిమర్ల, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలంతా మట్టి విగ్రహాలనే పూజిస్తే పర్యావరణాన్ని పరిరక్షించొచ్చని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పిలుపునిచ్చారు. నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్ లో జైత్ర కనస్ట్రక్షన్స్ ఆర్థిక సహకారంతో రామతీర్థం సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం మట్టి వినాయక ప్రతిమలు, వ్రత పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు, బంగార్రాజు వినాయక ప్రతిమలను, వ్రత పుస్తకాలను ప్రజలకు అందజేశారు. వారు మాట్లాడుతూ కాలుష్యం పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో పర్యావరణం పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి ప్రతిమలనే పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసే విగ్రహాలు, రసాయన రంగులు వినియోగిస్తే కాలుష్యం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జయరాం, మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, టీడీపీ రాష్ట్ర పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, జైత్ర కనస్ట్రక్షన్స్ అధినేత ఆల్తి శ్రీనివాసరావు, రామతీర్థం సేవాసంఘం ప్రతినిధులు రేగాన గోవిందరావు, సుదర్శనం విజయ్ కుమార్, కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, బైరెడ్డి కళ్యాణ్, బైరెడ్డి నాగేశ్వరరావు, పంచాది కిరణ్, కలిశెట్టి కన్నం నాయుడు, ఆల్తి జయరాం, ఆల్తి తేజ తదితరులు పాల్గొన్నారు.

# తెర్లాంలో స్మార్ట్ కార్డుల పంపిణీ విజయవంతం

## నియోజకవర్గ స్థాయిలో బొబ్బిలి ఎమ్మెల్యే వారి చేతుల మీదుగా పంపిణీ



**తెర్లాం, ఆగస్టు 25 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విన్నోతన రీతిలో రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందిస్తుందని వాటిని సద్వినియం చేసుకోవాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కె కె రంగారావు బేబీ నాయన కోరారు సోమవారం బొబ్బిలి నియోజకవర్గ స్థాయిలో జరిగిన సమావేశంలో ఆయన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వముల ఫోటోలు వేయించుకొని వ్యాసం కార్డులు పంపిణీ కార్యక్రమం కాదని ఈ కార్డులో అధికార ముద్రిక లో తప్ప వేరే ఎవరి ఫోటోలు ఉండవని అది ప్రజల గ్రహించాలని అన్నారు ఈ స్మార్ట్ కార్డులను గ్రామ సచివాలయ ఉద్యోగులు డీలర్లు అందిస్తారని.స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ షాపులో అన్ని రకాల వస్తువులు పొందవచ్చును అన్నారు .ఈ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనత అని తెలిపారు. ఇటీవల స్త్రీ శక్తి పథకం ద్వారా ఎన్నో లక్షల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించిన కార్యక్రమం మరువలేనిది అన్నారు. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి అభిమానించి ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల తాసిల్దార్ జి హేమంత్ కుమార్ బొబ్బిలి ఏఎంసి చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు తెర్లాం కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ రెడ్డి శంకరరావు పలువురు పెద్దలు అధికారులు అనధికారులు రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదవారి జీవితాల్లో ఆర్థిక భరోసా



## - ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

**భోగాపురం, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారి జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. డెంకాడ మండలం నాతవలస గ్రామానికి చెందిన పిట్ట రమణకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.1,20,701 ల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి రాములసత్యం, బమ్మిడి దుర్గాప్రసాద్, ఆవాలు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ల తొలగింపుకి కూటమి కుట్ర..

- వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ధ్వజం
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత





**శ్రీకాకుళం/ నరసన్నపేట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని దివ్యాంగులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదల పెన్షన్లను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం నాలుగు వేల మందికి పెన్షన్ దూరం చేశారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్ హామీని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వస్తున్న పెన్షన్లను కూడా నిలిపివేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రీవేరిఫికేషన్, రీ-అసెస్‌మెంట్ పేరుతో దివ్యాంగులను మళ్లీ వైద్యుల వద్దకు పంపించి సర్టిఫికెట్లు తెప్పించడం, 40 శాతం కంటే తక్కువ వికలాంగ్యం ఉందని సాకులు చూపించి పెన్షన్లు తొలగించడం మానవత్వానికి విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా పెన్షన్ పొందుతున్న వృద్ధులు, వికలాంగులు ఒక్క రోజులోనే అనర్హులుగా ముద్ర వేయబడటం దారుణమని వ్యాఖ్యానించారు. "పెన్షన్లు అనేవి పేదల జీవితానికి శ్వాస వంటివి. వికలాంగులను ఆదుకోవాల్సింది పోయి, వారిని కక్ష్యపూర్వకంగా ఇబ్బంది పెట్టడం దారుణం. రాజకీయాలు వేరే, పింఛన్లు వేరే. సంక్షేమ పథకాలు నిజంగా అందించగలిగేది ఒక్క జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమే" అని ధర్మాన కృష్ణదాస్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చూడాలని, ప్రభుత్వం వెంటనే పెన్షన్ల తొలగింపు నిర్ణయాన్ని పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వినియోగదారుని సౌలభ్యం కోసమే స్మార్ట్ కార్డులు



**ఆమదాలవలస, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** రేషన్ సరుకులను వినియోగదారులకు సులభతరంగా అందించేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణం 15వ వార్డు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రేషన్ స్మార్ట్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక కోటి 45 లక్షల మంది కార్డుదారులకు స్మార్ట్ కార్డులు 1625 దుకాణాలలో క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను నిర్ధారించడానికి, అవకతవకలను అరికట్టడానికి, కుటుంబ సభ్యులను జోడించడం కొత్త కార్డులను ముద్రించడం వంటి సేవల కోసం లబ్ధిదారులు సమీపంలో మీ సేవ కేంద్రాలను కూడా సందర్శించవచ్చున్నారు. కొత్త స్మార్ట్ కార్డులలో లబ్ధిదారుల వివరాలు, డిజిటల్ ట్రాకింగ్ తో పాటు లబ్ధిదారుల వివరాలతో ఎటువంటి అవినీతికి తావు లేకుండా డిజిటల్ ట్రాకింగ్ పొందపరిచారన్నారు. పిడిఎస్ బియ్యం రవాణాలో మోసం, అక్రమాలను అరికట్టడానికి డిజిటల్ ట్రాకింగ్ ఉపయోగపడుతుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కూటమీ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల కోసమే పని చేస్తున్నారని అన్నారు. ప్రజల కోసమే పనిచేసే ముఖ్యమంత్రి దొరకడం రాష్ట్ర ప్రజల అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మా మాధవి, టీడీపీ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, డాక్టర్ సుధాకర్, చాపర విజయలక్ష్మి, గుడ్ల రాజ్యలక్ష్మి, కూన ఆంజనేయులు, అన్నెపు సత్యనారాయణ, బుడుమూరు గోవిందరావు, కూన రాము, మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి, తహశీల్దార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ రేషన్ అందాలనేదే కూటమి ధ్యేయం

**- స్మార్ట్ కార్డ్స్ పంపిణీలో ఎమ్మెల్యే గొండు. శంకర్**



**శ్రీకాకుళం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** పేదలందరికీ రేషన్ అందాలనేదే కూటమి ధ్యేయమని, శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు.శంకర్ అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ, గార మండలం రామచంద్రపురం పంచాయతీ, జొన్నలపాడు గ్రామం, నగర పరిధి కాజీపేట, రూరల్ మండలం సింగుపురం గ్రామాలలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. లభిధారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు. శంకర్ అందించి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం, పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ, సంక్షేమ పథకాలు అందేలా కూటమి అడుగులువేస్తోందన్నారు. శ్రీకాకుళంలో, సంకీర్ణ ప్రభుత్వం ఆగస్టు 25-08- 2025న 1,625 రేషన్ దుకాణాలలో 6,71,803 మంది లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌లతో కూడిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం ప్రారంభించిందని, ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను నిర్ధారించడానికి, అవకతవకలను అరికట్టడానికి, కుటుంబ సభ్యులను జోడించడం లేదా కార్డులు ముద్రించడం వంటి సేవల కోసం లబ్ధిదారులు సమీపంలోని మీసేవా కేంద్రాలను కూడా సందర్శించవచ్చున్నారు. కొత్త స్మార్ట్ కార్డులలో రాష్ట్ర చిహ్నం, లబ్ధిదారుల వివరాలు, డిజిటల్ ట్రాకింగ్ పొందుపరిచారన్నారు. పిడిఎస్ బియ్యం రవాణాలో మోసం, అక్రమాలను అరికట్టడానికి డిజిటల్ ట్రాకింగ్ లక్షణాలు ఉద్దేశించబడ్డాయన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష బృందం, గ్రామ టీడీపీ అధికారులు, గ్రామస్థులు, కార్యకర్తలు, రేషన్ కార్డు గ్రహీత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## "మెట్టూరు కేంద్రం"గా మండలాన్ని ఏర్పాటు చేయండి

**జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన మెట్టూరు నేతలు.**

**నూతన మండల ఏర్పాటుకు 20 పంచాయితీ లు తీర్మానాలు.**



**కొత్తూరు, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నుండి విడదీసి మెట్టూరు కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు మెట్టూరు కు చెందిన నేతలు వినతి పత్రం అందజేశారు.నూతన మండలం ఏర్పాటు కు 21 పంచాయతీ లు ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి కలెక్టర్ కు అందజేశారు. వంశధార నిర్వాసిత గ్రామాలు కొత్తూరు మండలానికి తరలించారని, వాటితో సహా ఇరవై ఒక్క పంచాయితీలు మండలం ఏర్పాటు కు మద్దత్తు ఇచ్చాయని పేర్కొన్నారు. మెట్టూరు పరిసర ప్రాంతాల గ్రామాల్లో విద్య , వైద్యం, త్రాగునీరు సౌకర్యాలు అరకొరగా ఉన్నాయని, మండలం ఏర్పడితే ప్రత్యక్ష అభివృద్ధి జరుగుతుందని వారు కలెక్టర్ కు వివరించారు. జిల్లా లోకొత్తూరు అత్యధిక జనాభా కలిగిన మండలమని వారు తెలిపారు.విద్యుత్ సమస్య తలెత్తితే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. మెట్టూరు నూతన మండలం గా ఏర్పడితే అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉంటాయని కలెక్టర్ కు కలసిన మెట్టూరు నేతలు తెలిపారు. నేతలు విజ్ఞప్తి కి సానుకూలంగా కలెక్టర్ స్పందించారని, మండలం ఏర్పాటుకు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తానని కలెక్టర్ తెలియ జేశారు. ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించేందుకు జిల్లా కు ఈ నెల 29కమిటీ వస్తుందని , ఆ కమిటీ కు కలవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ కు కలసిన వారిలో చుక్కా రాంబాబు, మాజీ సర్పంచ్ బర్రె గోవిందరావు, గండికోట త్రినాథరావు,వివిధ గ్రామాల సర్పంచ్ లు నాయకులు పాల్గొన్నారు.

## అర్జీలు పరిష్కారం వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. విభిన్న ప్రతిభా వంతుల నుండి కలెక్టర్ స్వయంగా బయటకు వెళ్లి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను కలెక్టర్ కు వివరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ 9, గ్రామీణాభివృద్ధి శాఖ 3, పంచాయతీ రాజ్ 5, వ్యవసాయ శాఖ 5, ఎపిఈపీడిసియల్ 4, సర్వే అండ్ లాండ్ రికార్డులు 3, మున్సిపల్ కార్పొరేషన్ - 1, జిల్లా పంచాయతీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ 3, జిల్లా విద్యాశాఖ 2, ఆర్ అండ్ బి - 1, హోం - 1, సమగ్ర శిక్ష - 1, మెడికల్ ఎడ్యుకేషన్ - 1 సమస్యల పై 39 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో గంటా



భీమిలి, ఆగస్టు 25 మేజర్ న్యూస్: సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమర్థమైన సేవలు ప్రజలకు అందుతాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 4 వ వార్డు పరిధిలోని జేవీ అగ్రహారంలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికను ప్రజాపంపిణీ వ్యవస్థతో అనుసంధానం చేయడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సహేతుకంగా వాడుకుంటే అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని పేర్కొన్నారు. స్మార్ట్ కార్డుతో క్యూ.ఆర్. కోడ్ స్కాన్ చేస్తే మొత్తం రేషన్ లావాదేవీల వివరాలు అన్నీ తెలుస్తాయన్నారు. స్మార్ట్ కార్డుల ప్రయోజనాన్ని లబ్దిదారులు వాడుకోవాలన్నారు. ఇంటికి రేషన్ పేరుతో వైసీపీ ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి ప్రచారం పిచ్చితో రేషన్ కార్డులు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, సర్వే రాళ్లపై తన ఫోటోలు ముద్రించారని విమర్శించారు. జేవీ అగ్రహారంలో కిడ్నీ బాధితుల సంఖ్య పెరగడానికి గల కారణాలను విశ్లేషించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గంటా ఆదేశించారు. గ్రామంలో కిడ్నీ సమస్యలకు తాగునీరు కారణం కాదని పరీక్షల్లో తేలిందని వైద్యులు చెప్పారు. ప్రస్తుతం ఏడుగురు కిడ్నీ బాధితులకు డయాలసిస్ జరుగుతుందని, జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా ఈ వ్యాధి తగ్గుతుందని గ్రామస్తుల్లో చైతన్యం తీసుకువస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, మొల్లి హేమలత, పి.వి. నరసింహం, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, పాసి త్రినాథరావు, కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, అక్కరమాని వెంకట్రావు, పాసి నరసింగరావు, కురుమిన లీలావతి, పిల్లా వెంకట్రావు, బోయి రమాదేవి, డి.ఎ. ఎన్. రాజు, గొలగాని నరేంద్ర, గంటా నూకరాజు, సరగడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ పీజీఆర్ఎస్ కు 114 వినతులు



విశాఖపట్నం, ఆగస్టు 25 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 114 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమీషనరు ఎస్.ఎస్.వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో సిటీ ప్లానర్ మీనా కుమారి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 114 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 20, 3వ జోన్ కు 19, 4వ జోన్ కు 20, 5వ జోన్ కు 18, 6వ జోనుకు 11, 8వ జోన్ కు 10, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 15 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 19, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 55, ఇంజినీరింగు విభాగమునకు 19, మొక్కల విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 06 కలిపి మొత్తంగా 114 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్దిష్ట సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.శ్రీనివాసరావు, సంపత్ కుమార్, క్రిష్ణారావు, డిడిహెచ్ ఎం. దామోదర రావు, డిపిఓ విజయశంకర్, శాంతి కుమారి, మేరీ గోల్డ్, డీసీపీలు మధుసూదనరావు, రామమోహన రావు, వెంకటేశ్వరరావు, ఏసీపీ లు రామలింగేశ్వర రెడ్డి, ఝాన్సీ, తిరుపతిరావు, వెంకట్రావు, రామకృష్ణ, శాస్త్రి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఒ రజనికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత..

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ.



పెద గంట్యాడ ఆగస్టు 25: జీవీఎంసీ 76 వార్డు నడుపూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో వార్డు కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పురస్కరించుకొని " మట్టి వినాయకుడి ని పూజిద్దాం " అనే కార్య క్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలు పూజించడం వలన పర్యావరణాన్ని కాపాడడంలో భాగస్వాములము అవుతామని తెలిపారు. రసాయన వ్యర్థాలు ఉండే రంగులు గల విగ్రహాలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో వార్డు అధ్యక్షుడు జిత్తుక రాజు, బొద్దు కృష్ణ ప్రసాద్, బొద్దు సత్యారావు, వైస్ ప్రెసిడెంట్ బొద్దు కృష్ణ, నాగు, రాము నాయుడు, మహిళా ప్రెసిడెంట్ లక్ష్మి, తిరుపతి రావు, సింహాచలం, పెంట బాబు వార్డు టీడీపీ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## రక్త దానం చేయండి - ప్రాణ దాతలు అవ్వండి

తగరపువలస ఆగస్టు 25 మేజర్ న్యూస్ : అవంతి ఇంజినీరింగ్ కళాశాలఅవంతి విద్యా సంస్థల, టీమ్ మరియు విశాఖ బ్రహ్మ కుమారీస్ సంయుక్త ఆధ్వర్యంలో యన్టిఆర్ బ్లడ్ బ్యాంక్ వారి చే ఈరోజు తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో మోగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్టిఆర్ బ్లడ్ బ్యాంక్ వారు ఇప్పటి వరకు 1,800 రక్త దాన శిబరాలు ఏర్పాటు చేసి 4 లక్షల మందికి రక్తం అందించడం తో పాటు కరోనా సమయంలో ఎనలెనన్ని సేవలు అందించే ఘనత యన్టిఆర్ బ్లడ్ బ్యాంక్ వారికే దక్కిందని అవంతి కొనియాడారు.అవంతి విద్యా సంస్థల అదినేత మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మరియు బ్రహ్మ కుమారీ సేవా పీఠం సోదరి శివ లీల జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. రక్తదాన శిబిరంలో 300 మందికి పైగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది .రక్తదానం చేసే దాతలకు అవంతి విద్యా సంస్థల యాజమాన్యం జాగ్రత్తలు తీసుకొని అవసరమైన సదుపాయాలు కల్పించడం చేసారు.కార్యక్రమం ను ఉద్దేశించి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవంతి కళాశాల అంటే కేవలం విద్య అభ్యాసన, క్రీడలు,ఉద్యోగ ఉపాది మాత్రమే కాదు సామాజిక సేవా కార్యక్రమాలు లో ముందుంటుంది అని,అవంతి కళాశాల లో ఇప్పటి వరుకూ 16 మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అలా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం పడే వారికి మనం చేసే రక్త దానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని,మన జీవితంతో ప్రాణం పోతే తిరిగి రాదని,రక్తదానం చేయడం వలన ఒక నిండు ప్రాణాన్ని కాపాడే వాళ్ళు గా మనం మిగులుతామని,రక్తదానం చెయడం వలన మన దేహంలోకి పాత రక్తం స్థానంలో నూతన రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యకరంగా ఉండటం జరుగుతుంది అని, సాధారణం గా యువకులు ఆట పాటలకు ముందుంటారు అలాంటిది ఈరోజు మా అవంతి కళాశాల విద్యార్థులు రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేయడం చాలా హర్షించ దగిన విషయం అని,ఈరోజు 300 మందికి పైగా రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.

## టిడ్కో గృహాలకు మౌళిక సౌకర్యాలు కల్పించాలి

గాజువాక, ఆగస్టు 25 మేజర్ న్యూస్ : టిడ్కో గృహాలకు మౌళిక సౌకర్యాలు కల్పించాలని, లబ్ధిదారులందరికీ తక్షణమే టిడ్కో గృహాలు కేటాయించాలని కోరుతూ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ ఒంగోలులో జరుగుతున్న సిపిఐ 28 వ మహా సభల్లో తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాటరీ ద్వారా ఎంపిక చేసిన వారందరికీ గృహాలను కేటాయించి , మౌళిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే టిడ్కో గృహ లబ్ధిదారులకు గృహ లను కేటాయించాలని అన్నారు. టిడ్కో గృహాలు కోసం సొమ్ము చెల్లించారని , ఐనప్పటికీ ఇంతవరకు గృహాలను కేటాయించలేదని అన్నారు . బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు అయ్యాయని, ఈ. ఎం ఐ లు కడుతున్నప్పటికీ గృహాలు కేటాయించలేదని అన్నారు.కసి రెడ్డి సత్యనారాయణ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సభ ఏక గ్రీవంగా ఆమోదించినట్టు విశాఖ జిల్లా సిపిఐ సమితి సభ్యులు జి.ఆనంద్ తెలిపారు.

## ప్రజల అందుబాటులోకి డిజిటల్ రేషన్ కార్డులు



గోపాలపట్నం ఆగస్టు 25 (మేజర్ న్యూస్) 91వ వార్డు గోపాలపట్నం రేషన్ డిపో నందు ప్రభుత్వ విప్ గణబాబు కొత్త స్మార్ట్ రేషన్ కార్డ్ లను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డ్ వలన కుటుంబ సభ్యుల వివరాలు పొందుపరచడం జరిగిందని క్యూఆర్ కోడ్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకోవచ్చు అని ఎటిఎం కార్డ్ తరహాలో ప్రభుత్వ చిహ్నం తో కుటుంబ పెద్ద ఫోటో స్మార్ట్ రేషన్ కార్డ్ పొందుపరచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రమేష్ సివిల్ సప్లయర్స్ ఏఎస్ఓ హరి,ఆర్ఐ లక్ష్మి,91వ వార్డు టీడీపీ అధ్యక్షులు నరిపిన్ని సత్తిరాజు, కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిజిటల్ రేషన్ కార్డులను అందజేసిన బుడుమూరి




ఆరిలోవ, ఆగస్టు25, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 9వ వార్డులో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో వార్డులో ఉన్న అన్ని రేషన్ డిపో లలో లభిదారులకు కొత్త రేషన్ కార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్ అందజేశారు. ఈ కార్డు డిజిటల్ కార్డు కావటం వలన కార్డు కి సంభందించి అన్ని వివరాలు ఈజీ గా తెలుసుకునే అవకాశం ఉంటుందని బుడుమూరి గోవింద్ లబ్దిదారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డిపో డీలర్స్, సచివాలయం వీఆర్వోలు, తూర్పుని యోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, వార్డు ఉపాధ్యక్షులు మారుపిల్లి చిన్నారావు, వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, 59 వ బూత్ ఇంచార్జి ఒమ్మి రాజు,యువత అధ్యక్షులు గారికిన నూకరాజు, కోన పకీర్, నల్ల ఈశ్వరరావు, కందుల దుర్గ, సీర అనంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో హాట్ అండ్ కూల్ వాటర్ మిషన్ ఏర్పాటు

ఆనందపురం ఆగస్టు 25 (మేజన్ న్యూస్) ఆనందపురం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హాట్ అండ్ కూల్ వాటర్ మిషన్ ఏర్పాటు చేశారు.స్కూల్ కమిటీ చైర్మన్ కోరుకొండ శివాజీ, ప్రిన్సిపల్ ఎస్. సత్యలావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు కొట్యాడ నారాయణరావు గారి కుమారుడు కొట్యాడ సత్యమూర్తి పదివేల రూపాయలతో ఈ మిషన్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ వైస్ చైర్మన్ మంగా అప్పన్న, కో-ఆప్షన్ సభ్యుడు బంగార్రాజు, అక్కిరెడ్డి దేవుడు బాబు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.హాట్ అండ్ కూల్ వాటర్ మిషన్ ఏర్పాటు చేసిన కొట్యాడ సత్యమూర్తి కి ఉపాధ్యాయ సిబ్బంది మరియు స్కూల్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్ కార్డులు:ఎమ్మెల్యే పల్లా

గాజువాక ఆగస్టు 25 :-రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సేవలను మరింత విస్తరి స్తున్నట్లు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు.సాంకేతికత వినియో గంతో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.జీవీఎంసీ 66 వ వార్డు కైలాష్ నగర్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.క్యూఆర్ కోడ్ అనుసంధా నంతో తయారు చేయబడిన ఈ కార్డుల ద్వారా రేషన్ తీసుకున్న క్షణంలోనే సంబంధిత లబ్ది దారుని వివరాలు జిల్లా కార్యాలయంలో నమోదు



అవుతాయని అన్నారు.రేషన్ పక్కదారి పడకుండా చేయడానికి ఇదొక స్మార్ట్ ప్రయత్నం అని తెలిపారు.డీలర్ల వద్ద ఉన్న ఈపోస్ యంత్రాల ఆధునీకరణ జరిగితే సేవలు మరింతగా ప్రజలకు చేరువ అవుతాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వం లో రేషన్ తీసుకోవా లంటే వాహనం వచ్చేదాకా వేచి ఉండాల్సి వచ్చేదని కానీ ఇప్పుడా పరిస్థితులు లేవన్నారు.నెలలో 15 రోజుల పాటు చౌక దుకా ణం తెరిచే ఉంటుంది అని ఎప్పుడు అవకా శం ఉంటే అప్పుడే వెళ్లి రేషన్ పొందవచ్చని సూచిం చారు.కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి భాస్కరరావు, ఏఎస్వో కృష్ణ,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,బొండా జగన్,రౌతు శ్రీనివాస్,గంధం శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ,వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు,ముర్రాజు,సింగూరు అనంత్,పులి రమణారెడ్డి,నల్లూరి సూర్య నారాయణ,వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు

# 33వ వార్డులో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం ఆగస్టు 25: ప్రణాళిక పద్ధతిలో విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ 4వ జోన్ 33 వ వార్డు లో జీవీఎంసీ నిధులతో సుమారు రూ. 144.46 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ , స్థానిక కార్పొరేటర్ జనసేన ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంత లక్ష్మితో కలిసి శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వార్డులోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా నేడు 33 వ వార్డులోని లీలామహల్ థియేటర్ జంక్షన్ నుండి నీలమ్మ వేప చెట్టు ,ఇందిరా గాంధీ జంక్షన్ వరకు సుమారు రూ . 46.66 లక్షల వ్యయంతో తారు రోడ్ల నిర్మాణానికి, అల్లిపురం జంక్షన్ నుండి కెప్టెన్ రామారావు జంక్షన్ వరకు సుమారు రూ .48.3 లక్షల వ్యయంతో ఎస్.డబ్ల్యూ కాలువలు, లీల మహల్ జంక్షన్ నుండి సౌత్ జైలు రోడ్డు వరకు సుమారు రూ . 49.5 లక్షల వ్యయంతో ఎస్.డబ్ల్యూ కాలువలు నిర్మాణానికి శాసనసభ్యులు తో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, జనసేన వార్డ్ ప్రెసిడెంట్ ఆకుల రాజు, తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 84ను సవరించి స్థానిక పత్రికలకు అక్రిడేషన్లు పెంచాలి

విశాఖపట్నం, ఆగస్టు 25:రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ప్రెస్ అక్రిడేషన్స్ జీవోఎం.ఎస్ నెం. 84/ 2025 సవరించాలని కోరుతూ ముఖ్యమంత్రి పంపే నిమిత్తం లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(ఎల్ఎన్ఏ) ప్రతి నిధుల బృందం సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డా.హరేంధిర ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు.జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జరుగుతున్న ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో కలిసి సమస్యను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ జీవో స్థానిక దినపత్రికలకు ఎంతో నష్టం కలిగించే విధంగా ఉందని తెలిపారు.గత ప్రభుత్వం స్థానిక దినపత్రికల జర్నలిస్టులకు ప్రెస్ అక్రిడేషన్లు తగ్గిస్తే కొత్త జీవోతో అంతకంటే తగ్గించారని చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాన్ని పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఎన్ఏ అధ్యక్షుడు పి.సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ గత సారి 10వరకు అక్రిడేషన్లు పొందిన నాన్ ఎం ప్యానల్డ్ దినపత్రికలకు, పదివేల లోపు సర్క్యులేషన్ కలిగిన ఎంప్యానల్డ్ దినపత్రికలకు అక్రి డేషన్లు పెంచకపోగా2నుండి 4వరకే పరిమితం చేశారని



తెలిపారు. ఆయా పత్రికలకు రాష్ట్ర రాజధాని, పబ్లికేషన్ సెంటర్,పాత ఉమ్మడి జిల్లాలలో నియో జక వర్గాల వారీగానూ, ఇతర జిల్లాల్లోనూ అక్రి డేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి(అప్పటి ప్రతిపక్ష నేత)నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తూ జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని, గత ప్రభుత్వం ప్రెస్ అక్రిడేషన్లు ఘోరంగా తగ్గించింది కాబట్టి తాము పెంచుతామని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెద్దలు పలుమార్లు ఇదే అంశంపై మాట్లాడారుతెలిపారు. సీనియర్ జర్నలిస్టు బాలభాను మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ 29న సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అమరావతిలో జర్నలిస్టు సంఘాల ప్రతి నిధులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఇదే విషయాన్ని మరొకసారి వాగ్దానం చేశారని తీరా ఇటీవల విడుదల చేసిన జీవో 84 /2025లో దానికి భిన్నంగా ఉందని తెలిపారు. తక్షణమే జీవోను సవరించాలని లేనిపక్షంలో ఉద్యమానికి దిగితామని హెచ్చరించారు. అసోసియేషన్ ప్రతి నిధి కొయిలాడ పరశురాం మాట్లాడుతూ నాన్ ఎంప్యానల్డ్ దిన పత్రికలకు అన్యాయం జరిగిందని మండి పడ్డారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రచురణకు స్థానిక పత్రికలు అధిక ప్రాధాన్యత నిస్తున్నాయని పెద్ద పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసిన అనేక మంది సీనియర్ జర్నలిస్టులు ప్రస్తుతం స్థానిక దినపత్రికలో పనిచేస్తున్నారనితెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ట కృష్ణారావు, కమల్ కుమార్, బి. అశోక్ కుమార్, కె.సంతోష్ కుమార్,రామరాజు, అబ్బాస్, ఎం. శ్రీహరి,జె.శ్రీనివాస్, కె. శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల

# పంపిణీ ప్రారంభం

### కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఆగస్టు 25 మేజర్ న్యూస్**

విశాఖ జిల్లాలో క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం ఎంవిపి కాలనీ, అప్పుఘర్ లోని చౌక ధరల దుకాణం వద్ద కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్,ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రేషన్ డిపో నెంబరు 0387201పరిధిలోని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్దిదారులకు ఉపయోగపడేవిధంగా క్యూ ఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్డులో కుటుంబ పెద్ద ఫోటో తో పాటు కుటుంబ సభ్యుల వివరాలన్నీ క్రోడీకరించి ఉంటాయని, రేషన్ డిపోలో డీలర్ వద్ద స్కాన్ చేసిన వెంటనే వివరాలన్నీ తెలుస్తాయని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 31వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి కార్డుల పంపిణీని చేస్తారని చెప్పారు. జూన్ 30వ తేదీ వరకు అర్జీ పెట్టుకున్న వారికి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 31వ తేదీ తర్వాత లబ్దిదారులు సంబంధిత రేషన్ డిపోలలో కొత్త స్మార్ట్ కార్డులను పొందవచ్చు అన్నారు. మరలా సెప్టెంబర్ 15 వ తేదీ నుండి సచివాలయ సిబ్బంది ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈనెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ.నారా చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో భాగంగా కొన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కాగానే పర్యటన వివరాలను తెలియజేస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గొలగాని కృష్ణవేణి, డిఎస్ఓ., వి.భాస్కర రావు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల వినియోగంపై విద్యార్థుల ర్యాలీ



**ఆనందపురం ఆగస్టు25 (మేజర్ న్యూస్)** పర్యావరణాన్ని కాపాడాలని సందేశమిస్తూ వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. "మట్టితో చేసిన వినాయకులు వాడండి-పర్యావరణాన్ని కాపాడండి" అనే నినాదంతో ప్రధానోపాధ్యాయులు దాడిశెట్టి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మట్టి వినాయక విగ్రహాలను పట్టుకొని ఊరేగుతూ గ్రామ వీధుల్లో తిరిగారు.ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణహితమైన మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. రసాయనాలతో తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నదుల కాలుష్యానికి దారితీస్తాయని, మట్టి వినాయకుల వాడకం వల్ల నీటి కాలుష్యం తగ్గుతుందని చైతన్యపరిచారు.కార్యక్రమానికి ఎల్ఐసి ప్రసాద్, బుజ్జీ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. వారు విద్యార్థులకు 100 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేసి ప్రోత్సహించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అభినందిస్తూ, తాము కూడా ఇకపై మట్టి వినాయకులనే వినియోగిస్తామని హామీ ఇచ్చారు.

# భీమిలీ లో మానవ మృగం..!



**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో,భీమిలి**

దేశంలోనే ప్రాచీన ప్రసిద్ధ కు చెందిన విశాఖ భీమిలి ప్రాంతం..నేడు నేరాలకు - ఘోరలకు అడ్డగా మారింది.ఇటీవల కాలంలో అనేక హత్యలు,ఆ సాంఘిక కార్యకలాపాలకు నిలయమైంది.నేడు వారం వ్యవధి లో అనేక అత్యాచార ఘటనలు పై కేసులు నమోదు చేసిన స్టేషన్ గా భీమిలి ముందంజలో ఉంది. మైనర్ బాలికలపై మానవ మృగాలు పంజా విసురుతున్నారు.చట్టాలు ఎన్ని వచ్చిన మృగాళ్ల ఆగడాలకు అడ్డేలేకుండా పోతోంది.నయానో భయానో నయవంచనతోను అభం శుభం చెరగని బాల బాలికలను, కాలేజీ విద్యార్థినులను, మహిళలను ప్రేమ పేరుతో భయపెట్టి లొంగదీసుకుని తమ శారీరక వాంఛలకు బలిపశువులుగా చేస్తున్న మానవ మృగాలు సమాజంలో ఇంకా బరితెగ్గిస్తున్నాయి. వావివరుసలు, వయసుతో సంబంధం లేకుండా తమ కామ వాంఛలకు ఆట వస్తువులు లాగా ఆడుకుంటున్నాయి. అటువంటి మానవ మృగం

**తాజాగా భీమిలీ లో మైనర్ బాలికపై అత్యాచారం..!**

భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలికపై తాగిన మైకంలో ఆటో డ్రైవర్ ఇరుపిల్లి సాయికిరణ్(29) అనే నీచక మృగం మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శనివారం రాత్రి జరగడంతో విషయం ఆలస్యంగా వెలుగు చూసింది.దీంతో భీమిలి పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**కఠిన చర్యలు తీసుకోవాలి..**

అభం శుభం తెలియని చిన్నారులపై అఘాయిత్యాలు పాల్పడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించకూడదనివారిని కఠినంగా శిక్షించాలని పలు మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ బాధితులకు న్యాయం జరగడం లేదని వాపోతున్నారు.విశాఖలోనే ఈ తరహా ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నాయని చెబుతున్నారు.కేసులు నమోదు చేసి అరెస్టులు చేసినప్పటికీ వారిలో మార్పు రావడం లేదని అంటున్నారు.చిన్నారులపై, మైనర్ బాలికలపై, మహిళలపై లైంగిక వేధింపులుకొనసాగుతూనే ఉన్నాయని పేర్కొంటున్నారు.ప్రభుత్వాలు ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.

చిన్నారులపై లైంగిక దాడులు జరగకుండా అడ్డుకునేందుకు కఠినమైన చట్టాలను, శిక్షలను తీసుకు రావాలని కోరుతున్నారు.



## పాలకొండలో పోలమాంబ అమ్మవారి 15వ వార్షికోత్సవ వేడుకలు

**పాలకొండ, ఆగస్టు 25,మేజర్ న్యూస్ :** పట్టణంలోని నాగవంశం వీధి మెయిన్ రోడ్డులో గల శ్రీ పురటాల పోలమాంబ అమ్మవారి ఆలయంలో సోమవారం ఉదయం 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో మహిళలు లలిత సహస్రనామ పఠనం, కలస పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బాలగణపతి భజన బృందం నిర్వహించగా, ప్రధాన అర్చకులు వేద పండితులు బ్రహ్మశ్రీ వేమకోటి రవిబాబు మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.




# అర్జీదారులకు ఖచ్చితమైన సమాచారాన్ని అందజేయాలి

## – జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారాన్ని చూపాలని, లేకుంటే అందుకు గల కారణాలను ఖచ్చితత్వంతో కూడిన సమాచారాన్ని అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను తేల్చిచెప్పారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, డిఆర్ఓ కె.హేమ లత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణిలతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుంచి వినతు లను స్వీకరించారు. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన 107 మంది అర్జీదారులు నుంచి వినతులను స్వీకరించిన కలెక్టర్, ప్రతి సమస్యను సావదానంగా విని, సమస్యకు తగిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికారులు ఎప్పటికపుడు అర్జీలను గమనించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, తద్వారా పెండింగ్ ఉండబోవని హితవు పలికారు. అర్జీదారులు అందించిన వినతుల వివరాలు ఇలా పార్వతీపురం శ్రీ షిర్డిసాయి నగర్ కాలనీలో కాలువలు,రోడ్లు, వీధిలైట్లు లేవని తద్వారా నానా ఇబ్బందులకు గురవుతున్నామని, కావున కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కె.వీరయ్య అర్జీని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన,పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖాధికారులు కె.రాబర్ట్ పాల్,వై.క్రాంతి కుమార్, టి.కొండలరావు, ఎస్.భాస్కరరావు, ఐసీడిఎస్, డ్వామా పీడీలు టి.కనకదుర్గ, కె.రామచంద్రరావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, సీపీఓ ఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో తొలగించిన దివ్యాంగుల పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలి



**పార్వతీపురం, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** జిల్లా లో తొలగించిన దివ్యంగుల పింఛను వెంటనే పునరుద్దరించాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే సారధ్యంలో, జిల్లా నియోజకవర్గాల దివ్యాంగ విభాగం అధ్యక్షులు, దివ్యంగ పింఛను బాధితులతో కలిసి తొలగించిన అర్హుల పింఛన్లు వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరుల తో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పాలనను కొనసాగిస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై ఆధారపడుతున్న వేలాది మంది దివ్యాంగులను మానసికంగా మనోవేదనకు గురి చేయడమే కాకుండా వారు కొన్ని ఏళ్లుగా ప్రభుత్వం నుంచి పొందుతూ ఉన్న దివ్యాంగ పెన్షన్లను ఈ కూటమీ ప్రభుత్వం అన్యాయంగా తొలగించడం, పర్సంటేజ్ తగ్గించడం, వేరే పెన్షన్ లోకి విలీనం చేయడం వంటి చర్యలతో అర్హులైన దివ్యాంగులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా వారి జీవనం మరింత భారం చేస్తూ ఈ కూటమి ప్రభుత్వం సంపద సృష్టిలో భాగంగా తీసుకున్న పెన్షన్ల తొలగింపు చర్యలను వెంటనే నిలుపుదల చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లను తిరిగి పునరుద్ధరణ చేయాలని కోరుతూ వికలాంగులకు అండగా నిలుస్తూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారధ్యంలో జిల్లా వికలాంగ విభాగం అధ్యక్షులు అధ్యక్షతన జిల్లా పరిధిలో గల వివిధ నియోజకవర్గాల నుంచి విచ్చేసిన దివ్యంగా పెన్షన్లు బాదితలుతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు వినతి పత్రం అందజేస్తూ తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని ఏ ఒక్క అర్హులకు కూడా అన్యాయం చేయకూడదని కోరుతూ జిల్లా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేకూరేలా చూడాలని కోరడం జరిగింది.రాష్ట్రంలో సుమారు 8 లక్షల మంది దివ్యాంగులు ప్రభుత్వం నుంచి పింఛన్లు పొందుతున్నారు.. భవిష్యత్తుపై భయం, అనిశ్చితి వారిని కలవరపెడుతోంది అని తెలిపారు.వెరిఫికేషన్ పేరిట దివ్యాంగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. రోజుల తరబడి ప్రభుత్వాసుపత్రుల చుట్టూ తిప్పించారు. శారీరక వైకల్యం ఉన్నప్పటికీ పదుల గంటలకొద్దీ క్యూలైన్లలో పెట్టి, దివ్యాంగులను చిత్ర హింసలకు గురిచేశారు. గత కొద్దిరోజులుగా రాష్ట్వవ్యాప్తంగా ఇదే ఘటనలు చోటుచేసుకున్నాయి అని మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగా విభాగం అధ్యక్షుడు ముళ్ళ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, అధికార ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, పాలవలస మురలీకృష్ణ, జడ్పీటీసీలు అలజంగి రవికుమార్, బలగ నాగేశ్వరరావు, వైఎస్ ఎంపీపీలు సిద్దా జగన్నాధం, బి రవికుమార్, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు గొర్లి మాధవరావు, యాండ్రాప్ తిరుపతిరావు, మడక విశ్వనాథం, పాత గౌరీ శంకరరావు, షేక్ సఫీ, బంకపల్లి వాసుదేవరావు, మజ్జి శేఖర్, ప్రధాన కార్యదర్శులు బీఎస్ శంకరరావు, ముని మన్మదరావు, వై గోపాల్ నాయుడు, బి సూర్యనారాయణ, కౌన్సిలర్ సభ్యులు సువ్వాడ లావణ్య, వండానా నేతాజీ, సర్పంచ్లు బడే శ్రీరంజన్, బొన్నాడ తిరుపతిరావు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు దివ్యాంగుల తదితరులు పాల్గొన్నారు.



# నేడు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**సీతానగరం ఆగస్టు 25 మేజర్ న్యూస్ :** వినాయక చవితి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే మట్టి వినాయక విగ్రహాలు ఎల్ వి ఆర్ స్వచ్ఛంద సంస్థ నుండి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు పెదభోగిల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కె అరవింద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా వినాయక చవితికి వెలమ వీధి వద్ద ఎల్విఆర్ స్వచ్ఛంద సంస్థ దార్వ మట్టి విగ్రహాలు పార్వతిపురం నియోజవర్గం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**పార్వతీపురం, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుని పూజిద్దామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ మట్టి గణపతినే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన రంగు రంగుల గణపతి ప్రతిమలు, రసాయన రంగులతో చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని గుర్తుచేశారు. మట్టితో చేసిన వినాయక విగ్రహాలు ప్రకృతికి అనుకూలమైనందున సులభంగా భూమిలో కలిసిపోతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, జిల్లా పశు సంవర్ధక అధికారి ఎస్.మన్మధరావు, డిఎంహెచ్ఓ ఎస్.భాస్కరరావులకు వినాయక మట్టి విగ్రహాలను, వ్రతకల్ప పుస్తకాలను కలెక్టర్ పంపిణీ చేశారు. డీజేలకు అనుమతి లేదు

గణపతి నవరాత్రుల నేపథ్యంలో ఎక్కడా డీజేలకు అనుమతి లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యం లేకుండా మైక్ సెట్లు ఏర్పాటుచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలీసుల అనుమతితో నిర్ణీత కాలంలో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనం సమయంలో ప్రశాంతంగా ఉత్సవాలు జరుపు కోవచ్చని తెలిపారు. వర్షాలు దృష్ట్యా నదులు ఉప్పొంగే అవకాశం ఉన్నందున నిమజ్జనం సమయంలో గజఈతగాళ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, డిఆర్ఓ కె.హేమలత, ఎస్డిసీ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ, పీడీ ఎం.సుధారాణి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన,పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖాధికారులు కె.రాబర్ట్ పాల్,వై.క్రాంతి కుమార్, టి.కొండలరావు, ఎస్.భాస్కర రావు, ఐసీడిఎస్, డ్వామా పీడీలు టి.కనకదుర్గ, కె.రామచంద్రరావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, సీపీఓ ఎస్.ఎస్.ఆర్.కె. పట్నాయక్,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**బాడంగి, ఆగస్టు 25 (మేజర్ న్యూస్) :** మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు, సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులను అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కార్డులపై నాయకుల ఫోటోలు ముద్రించకుండా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికార ముద్రతోనే స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేయడం ముఖ్యమైన మార్పు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాగారపు ఆనందరావు సహా పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖచ్చితమైన అధికారిక ముద్రతో స్మార్ట్ కార్డుల పంపిణీ

## – తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ



**భోగాపురం, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** ఖచ్చితమైన అధికారిక ముద్రతో స్మార్ట్ కార్డులను ప్రభుత్వం అందివ్వడం ఎంతో గర్వకారణమని తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని పోలిపల్లి గ్రామంలో ఎంపీటీసీ కర్రోతు మంగమ్మ చేతుల మీదుగా పలువురి కుటుంబాలకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా కర్రోతు సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వానికి చెందిన ఫోటోలు ముద్రించడం ఎన్నో విమర్శలకు దారి తీయడం అందరికీ తెలిసిందే. దానిని వ్యతిరేకించినప్పటికీ మోనార్క్ పాలనను ప్రజలు హర్షించకపోవడంతోనే తగిన బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు చేరువవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ గోపికృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డులతో అర్హులైన వారందరికీ నిత్యవసర సరుకులు : ఎమ్మెల్యే బేబీ నాయన



**బాడంగి, ఆగస్టు 25 (మేజర్ న్యూస్) :** స్మార్ట్ రేషన్ కార్డులతో అర్హులైన వారందరికీ నిత్యవసర సరుకులు సకాలంలో అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు సోమవారం బొబ్బిలి కళామందిర్ లో బాడంగి మండలం నకు చెందిన భీమవరం,బొత్సా వాని వలస, తదితర గ్రామాలకు చెందిన అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాడంగి మండలంలో సుమారుగా 14,420 స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు గత ప్రభుత్వాల మాదిరిగా కార్డులపై నాయకుల ఫోటోలు ముద్రించకుండా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికార ముద్రతోనే స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేయడం జరిగింది అని ఆయన అన్నారు. అలాగే, పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయి అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్తేరు పిఏసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు, తహసిల్దార్ కె. సుధాకర్ భీమవరం గ్రామ సర్పంచ్ సిహెచ్ తిరుపతి నాయుడు మాస్టారు ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆమె పుట్టుకతో మూగి.. అయినా పింఛన్ తీసేశారు..!

## ఇది ఎవరి వైఫల్యం ప్రశ్నిస్తున్న మాజీ



**తెర్లాం ఆగస్టు 25 మేజ ర్ న్యూస్ :** ఆమె పుట్టుక మూగి..రెండొందలు పింఛన్తో ఆమె జీవనం సాగిస్తూ 6000 రూపాయలు పింఛను వస్తుంది ..కానీ ఇప్పుడు ఆమె పింఛను తీసేసారని లబోదిబో మంటుందని ఆ గ్రామ మాజీ సర్పంచ్ మర్రాపు చిన్నమనాయుడు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇక వివరాలకు వెళితే మండల పరిధిలోని లోచర్ల గ్రామానికి చెందిన అల్ల బోయిన సత్యవతి తండ్రి అప్పల నరసయ్య ఈమె పుట్టుకతోనే మూగవానిగా జన్మించింది. అప్పట్లో గత ప్రభుత్వం 200 రూపాయలు పింఛన్ మంజూరు చేసింది ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 6000 పింఛను అందుకుంటున్న సమయములో ఆమెకు పింఛను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే గతంలో ఆమెకు సదరన్ సర్టిఫికెట్ లో 64శాతం వికలాంగత్వం ఉన్నట్టు వైద్యాధికారులు ధ్రువీకరి పత్రాన్ని జారీ చేశారు. అయితే ఆ పత్రాన్ని చూశారో లేదో తెలియదు గాని ఆమెకు మాత్రం నోటీసులు జారీ చేశారని ఒకవేళ ఆమె పింఛను తొలగింపుకు చర్యలు తీసుకుంటే తాము ఉపేక్షించుబో మని మాజీ సర్పంచ్ చిన్నమనాయుడు తీవ్రమైన నిరసన వ్యక్తం చేశారు. అధికారులు ఆమె వికలాంగత్వాన్ని మరల పరిశీలించి ఆమె పింఛను యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎరువుల అమ్మకాలపై తాసిల్దార్ సీరియస్

## – అధిక ధరలకు అమ్మితే కేసులు నమోదు చేస్తాం



**భోగాపురం, ఆగష్టు 25: మేజర్ న్యూస్ :** రైతులను దృష్టిలో పెట్టుకొని ఎరువులను అధిక ధరలకు అమ్మిన ట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ రవణమ్మ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. భోగాపురం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఎస్సై సూర్యకుమారి, మండల వ్యవసాయాధికారి హైమావతితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ లలో ఎరువుల నిల్వలు రికార్డుల్లో ఉన్న సమాచారానికి సరిపోయిందా లేదా అన్న తేడాలను గమనించారు. ప్రతి రైతుకు డిబిటి చేసిన తర్వాతనే ఎరువులను ఇవ్వాలని సూచించారు. ఇందులో ఏవైనా అవక తవకలకు పాల్పడినట్లు తేలితే డీలర్లపై సిక్స్ఏ కేసు నమోదు చేసేందుకు వెనుకాడేదే లేదని హెచ్చరించారు. మీరు వెంట ఏ.ఈ.ఓ వెంకట్రావు, కానిస్టేబుల్ కె.నాగమణి పాల్గొన్నారు.

# వినాయు మంటపాలు ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి : ఎస్సై ఎం.రాజేష్



సీతానగరం ఆగస్టు 25,(మేజర్ న్యూస్) : వినాయక చవితి మంటపాలు ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీతానగరం ఎస్ఐ ఎం రాజేష్ సూచించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసులు అనుమతి లేకుండా వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

పోలీస్ అనుమతుల కొరకు ఆన్లైన్లో గాని , లేదా నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి గాని దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకున్న పిమ్మట పోలీసులు మంట పాలను పరిశీలించి తగు తాత్కాలిక రుసుం కట్టించుకొని మండపాలకు నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. పోలీసు అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరని అలాగే పై అధికారుల ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లో డీజే సౌండ్లకు అనుమతులు లేవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గంలోని అర్హులైన రేషన్ లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) స్మార్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు. ఈ మేరకు కళాభారతి ఆడిటోరియంలో సోమవారం నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాల కు చెందిన రేషన్ లబ్దిదారులకు ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులను అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కార్డులపై నాయకుల ఫోటోలు ముద్రించకుండా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికార ముద్రతోనే స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేయడం ముఖ్యమైన మార్పు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు, తహశీల్దార్ ఎం. శ్రీను, మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్, టిడిపి నాయకులు అల్లాడ భాస్కరరావు, ఉప తహసీల్దార్ రెడ్డి సాయి కృష్ణ,



కౌన్సిలర్లు నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి విశిష్టతపై
# జ్యోతిష్య బ్రహ్మ శర్మ ప్రవచన



**తెర్లాం, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** ఈ నెల 27 న వినాయక చవితి పండుగ ఉత్సవాలు విశిష్ట త పైన ప్రముఖ విద్యావేత్త జ్యోతిష్య బ్రహ్మ వేమకోటి లక్ష్మీ నరసింహ స్వామి శర్మ ప్రవచనాలు అత్యద్భు తంగా ఉన్నాయి. సోమవారంస్థానిక కళా పీఠం లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పూజలలో ముందు వినాయకుడుని పూజచేసి న తదుపరి పూజలు సకల దేవతలను పూజించిన ఫలము కలుగును అని అన్నారు. గణపతి ఆద్యుడు పూజ్యుడు సమస్తవిధ్యలనుఅందించేవాడు గణనాథుడు అని అన్నారు. విఘ్నములను తొలగించే విఘ్నేశ్వర డుగా పిలవబడుతున్న వినాయక వ్రత విధానం చక్కగా తెలిపారు. ఇచ్ఛాశక్తి జ్ఞాన శక్తి క్రియా శక్తుల సమ్మేళనమే వినాయక రూపంగా తాత్వికులు వ్యాఖ్య నిస్తారు. చిన్నారులు సిద్ధి బుద్ధి ల గణనాథుని పూజించాలని వారికి విధ్యనోసగి ఉన్నత చదువులు చదివిన వారికి విజయం సాధించాలా ఆశ్శీసులు అందిస్తారని అన్నారు. గణపతిని ముఖ్యంగా గరికపూసలతో పూజించి 15రకాల పువ్వులు ఉండ్రాల తో పూజించి ఫల ప్రదమైన శుభాన్నీ చేకూర్చి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు నాటి మాట అని వర్ణంచి తెలిపారు. అలాగే వివిధ శ్లోకాలతో కూడిన పుస్తకాలు చదివి వినిపించారు. వినాయుకుడుని కొలిస్తే ఫలితం ఎలా ఉంటుందో కళ్ళకు కట్టినట్లు గా తెలియ జేశారు. చవితీ రోజున నెల చూసిన వారి కి నీలాపనిందలు ఎలా కలుగుతాయి. దాని పర్యవసానం ఎలావుంటుందో వివరించారు. వినాయక వ్రత విధానం ఎన్ని రోజులు చేయాలి. గ్రహణం ఉన్న కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అనేక అంశాలను విశదీకరించారు. కార్య క్రమంలో ఆయన తో పండితులు పామరులు అధిక సంఖ్యలో హాజరు కావడం విశేషం.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్ఐ బి గణేష్ వెల్లడించారు. మండలంలోని సతివాడలోని జెటిఎన్ ఎం కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరాటంలో భాగంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో గొప్పవారు కావాలని కళాశాలకు పంపుతారని, వారి ఆశలు అడియాశలు చేయవద్దని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ కి విద్యార్థులు దూరంగా ఉండి చక్కగా చదువుకుని బంగారు భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని సూచించారు. ఈవ్ టీచింగ్, ర్యాగింగ్, ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే 9121109444 ఫోన్ చేయాలని ఎస్ఐ సూచించారు.

## మట్టి వినాయక బొమ్మలను పూజించండం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలి : ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, ఆగష్టు 25: మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా స్పార్క్ సొసైటీ విజయనగరం సౌజన్యంతో బొబ్బిలి ఉప ఖజానాధికారి పి.వి పద్మనాభం ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేబినాయన ఆర్. ఎస్. వి. కే. కే. రంగారావు (బేబీ నాయన) 1000 మంది అధికారులకు, పాత్రికేయులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ఈ సందర్భంగా మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిలుగా ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు, రౌతు రామ్మూర్తి నాయుడు, రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, డైరెక్టర్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ పాల్గొన్నారు .వారి చేతుల మీదుగా పెన్షనర్స్ కు మట్టి గణపతులు పంపిణీ చేశారు. అనంతరం ఉప ఖజానాధికారి పద్మనాభం మాట్లాడుతూ 2007 వ సంవత్సరం నుండి మట్టి గణపతి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కాలుష్య రహితమైన మట్టి గణపతిని వాడటం వలన చెరువులు, జల జీవరాసులు రాశులను కాపాడిన వారమవుతాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వలన ఊపిరితిత్తుల సమస్యలు క్యాన్సర్ వంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. రంగుల వలన రసాయనాల వలన అనారోగ్యం పాలవుతామన్నారు. స్వాతంత్రోద్యమంలో బాలగంగాధర్ తిలక్ పిలుపుమేరకు మండపాల్లో గణపతి ఉత్సవాలు నిర్వహించడం మొదలైందని తెలిపారు .హిందువుల ఐక్యతకు చిహ్నం గణపతి నవరాత్రులు సినిమా పాటలు, అశ్లీల నృత్యాలు వంటివి లేకుండా ప్రతి మండపం వద్ద సాంప్రదాయ పద్ధతిలో నవరాత్రులు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి కూరగాయల స్టాల్ ప్రారంభం



**బాడంగి, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** బాడంగి మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసి పండించిన కూరగాయల స్టాల్‌ను ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎస్. రామ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే టిడిపి మండల అధ్యక్షుడు తెంటు రవి బాబు, వ్యవసాయ విభాగం అధికారి ఎం.ఏ.ఓ. జి.సూర్య ప్రకాశ్, ఏపీఎం రత్న కుమార్, ఏ పీ ఓ సాయిరాం తదితర అధికారులు, రైతు నాయకులు ఎల్.వన్.వై. ఈశ్వరరావు, ఐసిఆర్‌పీలు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి పద్ధతిలో పండించిన కూరగాయలను స్థానిక ప్రజలకు అందుబాటులోకి తేవడం ఈ స్టాల్ ప్రత్యేకత. రైతులు స్వయంగా పండించిన రసాయన రహిత కూరగాయలను వినియోగ దారులకు చేరవేయడం ద్వారా గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను
# అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, ఆగష్టు 25: మేజర్ న్యూస్ :** నియోజక వర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, గౌరవ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కెకె రంగారావు (బేబినాయన) కృషి చేసారు. ఈ మేరకు సోమవారం కోటలో సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన బొబ్బిలి కోటలో లబ్దిదారులకు అందజేశారు. అనంతరం తెర్లాం మండలం, మోదుగువలస గ్రామానికి చెందిన శ్రీ గొట్టాపు సత్యం (లేటు కన్నం నాయుడు)కి లిరూ2,76,953 లు, బొబ్బిలి పట్టణం, ఇందిరమ్మ కాలనీకి చెందిన కల్ల గాయత్రి (కల్ల నారాయణరావు, ఈనాడు) కి లిరూ1,58,400, ఎమ్మెల్యే బేబినాయన అందజేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం


**పూసపాటిరేగ, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జనసేన నాయకుడు, సర్పంచ్ కోట్ల రఘు స్పష్టం చేశారు. మండలంలోని కొవ్వాడ అగ్రహారం పంచాయతీలో స్మార్టు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీనియర్ జనసేన నాయకుడు కోట్ల రఘు సోమవారం లాడ్జినంగా ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో స్మార్ట్ కార్డుల రూపంలో రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇదే స్మార్ట్ రేషన్ కార్డులు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు శ్రీరామరక్షగా ఉపయోగపడుతుందన్న ఆశాభావాన్ని రఘు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు సచివాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 26 ఆగస్టు 2025

# రైతులకు ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు

**మీడియా సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు**



**ఆమదాలవలస, ఆగష్టు 25, మేజర్‌న్యూస్:** జిల్లాలో రైతులకు ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు ఆరోపించారు. ఆమదాలవలస పట్టణ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యావని తెలిపారు. జిల్లాకు రావాల్సిన ఎరువులు నేటికీ రాకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. నాడు కాంగ్రెస్ పాలనలో ఇటువంటి ఎరువుల కొరత లేదన్నారు. ఎరువులు రైతులకు అందకపోవడంతో పంటలకు ఎరువులు వేయక రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతను అధిగమించి రైతులకు కావాల్సినంత ఎరువులు సరఫరా చేయాలన్నారు. ప్రస్తుత పాలనలో ఎరువులు అందించకపోవడం దారణమన్నారు. రైతుల శ్రేయస్సు కోసం పరిపాలన అందించడంలో కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. నేటి పాలనలో రైతులకు నష్టాల ఊబిలోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి రైతులకు ఆదుకోవాలని కోరారు.

# రైతులకు అందుబాటులో నానో యూరియా, డీఏపీ

**- కొరతను అధిగమించేందుకు రైతులకు అవసరం**

**- వివరాలను వెల్లడించిన ఏవో మెట్ట మోహనరావు**



**ఆమదాలవలస, ఆగష్టు 25, మేజర్‌న్యూస్:** రైతులకు యూరియా, డీఏపీ దొరకకపోవడంతో అధిక డిమాండ్ ఏర్పడుతుంది. ప్రస్తుతం వరి పంటలకు ఈ ఎరువులను వేయాల్సిన పరిస్థితి వచ్చింది. మార్కెట్‌లో ఈ ఎరువులు దొరకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో రైతులు ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి నానో యూరియా, డీఏపీ ఎరువులను వాడుకొవడం మంచిదని శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ నుంచి సూచనలు అందజేస్తున్నారు. పంటలకు పచ్చిరొట్ట ఎరువులు ఏవిధంగా పోషకాలను అందజేస్తుందో అటువంటి పోషకాలను నానో యూరియా పంటలను అందిస్తుంది. ఈ ఎరువులను వాడుకోవాలని కేంద్ర ప్రభుత్వమే సలహాలు అందిస్తుంది. ఇలాంటి సమయంలో రైతులు రసాయనిక ఎరువుల వైపు చూడకుండా పంటలకు నానో డిఏపీ, యూరియా వాడుకోవడం వలన పంటలను కాపాడుకోవచ్చును. ఈ నానో యూరియా, డీఏపీ ఎరువులు రైతులు ఏ పద్దతిలో వాడుకోవాలో ఆమదాలవలస మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు పలు సూచనలను అందజేశారు. సాధారణంగా యూరియా బస్తా మార్కెట్‌లో 266 రూపాయలు ధర ఉంది. బహిరంగ మార్కెట్‌లో అయితే అధిక ధరలకు రైతులు కొనుగోలు చేస్తున్నారు. దానికి సమానమైన ఇఫ్‌కో నానో యూరియా అర లీటర్ 240 రూపాయలు మాత్రమే అందుబాటులోకి వచ్చింది. దీనిని ఆకులపై స్ప్రే చేయాలి. నానో యూరియా సులభంగా పత్రరంధ్రాల ద్వారా మొక్కలోకి ప్రవేశిస్తుంది. మొక్క అవసరానికి అనుగుణంగా మొక్కలోపలి కణజాలం నుండి నత్రజనని తీసుకుంటుంది. దీని ప్రభావం సుమారు 20 రోజుల వరకు మొక్కకు అందుబాటులో ఉంటుంది . పంట సాంద్రతను బట్టి ఒక లీటర్ నీటికి 2.0%-% 4.0 మి.లీ నానో యూరియాను కలిపి పంట ఆకులపై పిచకారీ చేయాలి. ఒక బాటిల్ నానో యూరియా ఒక బస్తా యూరియాతో సమానం. దీనిని పంట పొలాల్లో రైతులు స్ప్రే చేసుకోవచ్చును. దీంతో పాటు రైతులు డీఏపీకి బదులు ఇఫ్‌కో నానో డీఏపీని వాడుకోవచ్చును. నానో డీఏపీలో నత్రజని 8 శాతం, భాస్వరం 16 శాతం ఉంటాయి. దీనిని కూడా పంటపొలాలపై స్ప్రే చేసుకోవాలి. మొక్క లోపల నానో డీఏపీ మెరుగైన వ్యాప్తి సామర్థ్యం, సమీకరణ వలన అధికంగా మెలకెత్తేశాతం ఉంటుంది. ఎక్కువ కిరణజన్య సంయోగక్రి సామర్థ్యం, మెరుగైన నాణ్యత, పంట దిగుబడి పెరుగుతుంది. నానో డీఏపీ వాడకం వలన సాంప్రదాయ డీఏపీని 50 నుంచి 75 శాతం తగ్గించుకోవచ్చును. ఈ నానో యూరియా, డీఏపీని రైతులు సులువుగా నిల్వ చేసుకోవచ్చును. డబ్బాల్లో సీల్ చేసి ఉండటం వలన పంటపొలాలకు అధిక బరువులతో కాకుండా సులువుగా చేరుకోవచ్చును. పంటపొలంలో స్ప్రే చేయడం వలన అన్ని మొక్కలకు సమానంగా ఎరువు అందుతుంది. మార్కెట్‌లో దొరికే ఎరువుల కన్నా దీని ఫలితం రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుంది. రైతులకు ఎరువులు దొరకని సమయంలో ఇలాంటి నానో ఎరువులపై దృష్టిసారిస్తే ఎరువుల కొరతను అధిగమించి సకాలంలో పంటలకు ఎరువులను వేసుకోవడం జరుగుతుంది. ఇందులో పంటలకు తగిన పోషకాలను అందజేస్తుంది. రసాయనిక ఎరువులతో రైతులకు నష్టాలు జరుగుతున్న సమయంలో వీటిపై దృష్టిసారించాలని ప్రభుత్వం సూచనలు చేస్తుంది. మెరుగైన ఆహార నాణ్యతలకు నానో ఎరువులు దోహదపడతాయి.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 12 దరఖాస్తులు

**మున్సిపల్ కమిషనర్ రామారావు**



**పలాస, ఆగష్టు 25, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 12 దరఖాస్తులు అందాయని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. కార్యక్రమంలో జనన,మరణ సర్టిఫికెట్లు,కొత్తగా సిమెంట్ రోడ్ల నిర్మాణం వంటి పలు సమస్యలపై మొత్తం 12 దరఖాస్తులు రాగా అందులో టిడ్కో ఇండ్ల మంజూరు కొరకు 2,డెత్ సర్టిఫికెట్లు కొరకు 02,జనన సర్టిఫికెట్లు కొరకు 6,సిమెంట్ రోడ్ల నిర్మాణం కొరకు 2 దరఖాస్తులు అందాయని అన్నారు. 31 వ వార్డు సీతారామ నగర్ కమ్యూనిటీ హాల్ నుండి దత్తాత్రేయ ఆశ్రమం రోడ్డు వరకు సిమెంటు రోడ్డు నిర్మాణము కొరకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు దరఖాస్తులను అందజేశారని,మరియు 23వ వార్డు అన్నపూర్ణ ఆశ్రమం వీధిలో శివ జ్యోతి నగర్ కు సిమెంటు రోడ్డు మంజూరు కొరకు స్థానిక ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలపై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుందని కమిషనర్ రామారావు స్పష్టం చేశారు.

## ఇంటి వద్దకే మట్టి వినాయక విగ్రహాలు

**పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కరుణ శ్రీ**




**శ్రీకాకుళం, ఆగష్టు 25, మేజర్ న్యూస్:** ఇంటి వద్దకే మట్టి వినాయక విగ్రహాలను అందిస్తున్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కరుణ శ్రీ సోమవారం తెలిపారు. వినూత్న ఆలోచనతో మట్టి వినాయక ప్రతిమలను ఇంటి వద్దకే సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ ఏడాది పంపిణీ చేసినట్లు ప్రకృతి ప్రేమికులు అందరూ వినాయకుని మట్టి ప్రతిమలను వితరణ చేస్తున్నారు. అందుకు భిన్నంగా జిల్లాలో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం కొత్తగా అలోచించి సాంకేతికతను వినియోగించి మట్టి వినాయక ప్రతిమలను ఇంటికే తెచ్చి ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోడానికి క్యూఆర్ కోడ్ ను ఇచ్చి ప్రజలను తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఒక్క రోజులోనే శ్రీకాకుళం పట్టణం నుండి మూడు వేలు మంది తమ తమ వివరాలను నమోదు చేసుకోగా, ఆదివారం ఒక్కరోజు వెయ్యి విగ్రహాలు, క్లాత్ తో కూడిన సంచి, వ్రతకథ పుస్తకాన్ని ఇంటి వద్దకే సరఫరా చేశారు. డెలివరీ అందుకున్న ప్రజలు ఈ కొత్త కార్యక్రమంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇంటి వద్దకే మట్టి వినాయక విగ్రహం అందడం వలన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు కలిగిన విగ్రహాలు కొనాల్సిన అవసరం లేకుండా పర్యావరణ పరిరక్షణకు సహకరించగలిగామని అన్నారు. ఈ వినూత్న ఆలోచనకు ప్రజలు అభినందనలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో చేపట్టాలని ప్రజలు కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## కర్లెమ్మలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**కొత్తూరు, ఆగష్టు 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయితీ లో పాత రేషన్ కార్డుల స్థానంలో క్యూ ఆర్ కోడ్ తో స్మార్ట్ కార్డులు పంపిణీ ప్రారభించారు. సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసు నాయుడు, దేశం నేత పెద్దిన కులాశేఖరాల్వార్ చేతులు మీదుగా పంపిణీకి శ్రీకారం చుట్టారు. స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జిల్లా వ్యాప్తంగా ప్రారంభించారు.ప్రస్తుతం ఉన్న కార్డుల స్థానంలో వీటిని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.ఇందులో కార్డు దారుని ఫొటోతో సహా కుటుంబ సభ్యుల వివరాలు ఉంటాయి. కార్యక్రమంలో డీలర్ గుడ్ల మిన్నా రావు,సొంట్యాన రాజారావు, ఎద్దు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా పిన్నింటి రవికుమార్



**నందిగాం, ఆగష్టు 25, మేజర్ న్యూస్:** నందిగాం గ్రామానికి చెందిన పిన్నింటి రవికుమార్ శ్రీకాకుళం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ గా మొన్నను విడుదల కాబడిన డి . ఎస్. సి ఉపాధ్యాయుల పరీక్షలలో 5వ ర్యాంక్ సాధించి తప్ప చాటాడు. గత పదేళ్ల కిందట తల్లిదండ్రులు మృతి చెందడంతో విశాఖపట్నం వెళ్లిన రవికుమార్ నేవీ స్కూల్లో కాంట్రాక్టు ఉపాధ్యాయుడిగా స్థిరపడ్డాడు. ఎప్పటికైనా ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొలువు సాధించాలని దృఢ సంకల్పంతో పట్టుదలతో ఉండేవాడు అని గ్రామస్తులు చెప్తున్నారు. ఈ కొలువు సాధించడం పట్ల గ్రామస్తులు బంధువులు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 17వ రోజున బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ

### గ్రామ రచ్చబండ సమావేశం



**అచ్చుతాపురం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలంలోని చెర్లోపాలెం, మడకపాలెం, రామగిరి గ్రామాల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా కరణం ధర్మశ్రీ మరియు బొడ్డేడ ప్రసాద్ హాజరయ్యారు. కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ప్రజలకు పెద్ద మోసం అయ్యాయని, కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకూ సంక్షేమ పథకాలను తొలగిస్తున్నదని అన్నారు. రైతులు యూరియా త్రీవ కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, సరఫరా వ్యవస్థ విఫలమవుతున్నదని పేర్కొన్నారు. బొడ్డేడ ప్రసాద్ దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని అర్హతలు ఉన్నా పెన్షన్లు తొలగించడం దారుణం అని, వెంటనే పునరుద్ధరించాల్సిందని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు, రామగిరి గ్రామ అధ్యక్షులు పంచదార్ల శంకర్, పక్కుర్తి బాబురావు, పళ్ళ రాజు, ప్రాకుర్తి అప్పలరాజు, సన్నిబాబు గవ్వ లక్ష్మినారాయణ, కిలాడీ నాయుడు, దూళి శీను, ఇతర నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## 2017 యాక్ట్, 1097 హెల్ప్ లైన్ నెంబర్‌పై అవగాహన సదస్సు




**అచ్చుతాపురం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** 2017 యాక్ట్ మరియు 1097 హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహనలి కార్యక్రమంఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో" "మీకు తెలుసా" అనే కార్యక్రమాన్ని తేది 12ఆగష్టు 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరుకు నిర్వహించడం జరుగుచున్నది దానిలో భాగంగా ఈరోజు25-08-2025 తేదీన అచ్యుతాపురం మండలం కోయిణం పాలేం గ్రామంలో వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీం డి ఆర్ పి.గోవింద్ రావు మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్, టి బి, సుఖ వ్యాధులు,2017 యాక్ట్ మరియు 1097 హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కార్యక్రమం,ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం అనిత ఎమ్మెల్యే. హెచ్ పి , కల్యని ,ఆశ వర్కర్ పద్మ ,వెని, %ఎశ్రీష% కె జ్యోతి , నజీమ యూత్ మెంబర్స్ గ్రామ ప్రజలు, మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

## దివ్యాంగుల పెన్షన్లు రద్దు తగదు: సిపిఎం



**అచ్చుతాపురం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** రాష్ట్రప్రభుత్వం వికలాంగులకు పెన్షన్ పెంచి లబ్ధిదారుల సంఖ్యకు కోత పెట్టింది. దీన్ని నిరసిస్తూ అచ్యుతాపురం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంపీడీవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది .అచ్చుతాపురం మండలంలో సుమారు 160 మంది దివ్యాంగులకు నోటీసులు ఇచ్చి రీ వెరిఫికేషన్ చేస్తున్నారు అనర్హులని తేల్చారు. దీనిపై వికలాంగులు ఆందోళనలకు గురవుతున్నారు చిన్న చిన్న సాంకేతిక కారణాలు చూపి పెన్షన్ నిరాకరించటం అన్యాయం. వెంటనే అర్హులైన వికలాంగులు అందరికీ పెన్షన్ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం అచ్చుతాపురం మండల కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా సిపిఎం కన్వీనర్ ఆర్ రాము, సభ్యులు కే సోమినాయుడు మాట్లాడుతూ జిల్లాలో గత పదేళ్ళ నుండి వికలాంగుల పెన్షన్ తీసుకుంటున్న వారికి కూడా కోత విధించింది. అంగవైకల్యం 40 శాతానికి పైగా వుండాలంటున్నారు. కానీ 75శాతానికి పైగా ఉన్న వారి పింఛన్లు కట్ చేశారు. ప్రధానంగా వృద్ధులు, వికాలంగులు, దీర్ఘకాలిక వ్యాధులు బారిన పడిన వారి పింఛన్లను రీవెరిఫికేషన్ పేరిట తొలగించడం అన్యాయం. జిల్లాలో 6వేలు పింఛను తీసుకునే దివ్యాంగుల్లో 12,964 మందిని రీవెరిఫికేషన్ జాబితాలో చేర్చారు. దీనివల్ల వికలాంగులు, వృద్ధులు తమ ఆరోగ్య సమస్యల కొరకు మందులు, ఇతర అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో అర్ధాకలితో బ్రతకాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులైన వికలాంగులు, వృద్ధులందరికీ పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో పిట్ల వరాలమ్మ పిల్ల జగదీష్ దివ్యాంగులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం

### మట్టివినాయకున్నే పూజిద్దాం



**అచ్చుతాపురం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండలం లో గవర్ల అనకాపల్లిలో మట్టివినాయక ప్రతి మలపంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టీ డి పి రాష్ట్రకార్యణిర్వాక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ వినాయక చవితి అనేది పకృతి సిద్ధమైన పత్రులతో చేసే పూజ కాబట్టి వినాయక విగ్రహాని కూడా పకృతిసిద్ధంగా మట్టి వినాయకుణ్ణి మండపాల్లో ప్రతిష్టించి పూజలు నిర్వహించి పర్యావరణాన్ని కాపాడుదాం అని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగమణి, బిజెపి సీనియర్ నాయకులు పోలమరశెట్టి నాగేశ్వరరావు, సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆడారిగంగాధర్,జిల్లా ధర్మ ప్రచాక్ మైలపల్లి శ్రీను, తవ్వా సన్యాసి చెట్టు, కన్వీనర్ దండుపాటి సన్యాసిరావు,ఎం వి ఆర్ నాయుడు, కరాటే మాస్టర్ శరగడం సూరి అప్పారావు, మాజీ ఎంపిటిసి దాడి శ్రీనివాసరావు, దాడి రమణబాబు, టీ నాగేశ్వరరావు, దాడి గంగాజి, ఆల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలు పరిష్కరించాలి

**- పి జిఆర్.ఎస్.కు 344 అర్జీలు**

**- కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్ న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా, తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్.లో 344 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి , పి జి ఆర్ ఎస్, భూపరిపాలన,ఏ పి ఐ ఐ సి ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామ మని, ఎస్ డి అనిత, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా గృహనిర్మాణ, డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస్, పూర్ణిమ దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దానం ప్రాజెక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### సిపిఐ యంయల్ లిబరేషన్ డిమాండ్

### ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర స్థాయి ఉద్యమం

**పలాస, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** ఉద్దానం ప్రాజెక్టు నుండి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రస్థాయి ఉద్యమం చేపడుతామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతంలో దివంగత నేత,మాజీ ఎంపీ కింజరాపు ఎర్రన్నాయుడు ఉద్దాన ప్రాంతానికి బహుకరించిన,సుమారు 40 కోట్ల రూపాయల తో తెచ్చిన ఉద్దానం మంచినీటి పథకంలో ఆనాడు సుమారు 130 మందికి ఉద్యోగాలు కల్పించారని అన్నారు.గత 30 సంవత్సరాలు సక్రమంగా విధులు నిర్వర్తించిన కార్మికులు తిత్లీ,కరోనా,హుద్ హుద్ తుపాన్ లాంటి సమయం లో కూడా వాళ్ళ జీవితాలను కూడా ఖాతరు చేయకుండా ప్రజలకు నీరందించాలని గుర్తు చేశారు.కార్మికులు గత 10 రోజులు గా కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల గాంధి విగ్రహం ఎదుట నిరవధిక సమ్మె చేస్తుంటే నేటి వరకు పట్టించుకునే నాథుడే కనపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైతే కూటమి ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తున్నామంటూ..ఉన్న ఉద్యోగాలు తీసేయడం కాదని,అవి కూడా



నిలబెట్టాలని కోరారు. ప్రభుత్వ ప్రతినిధులు,జిల్లా అధికారులు వెంటనే స్పందించి కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిపిఐ యంయల్ లిబరేషన్ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తామాడ సన్యాసిరావు,అఖిల భారత కిసాన్ మహాసభ (ఎఐకేయం)రైతు సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ మద్దిల రామారావు, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కామ్రేడ్ పిన్నింటి నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ పోతనపల్లి అప్పారావు లు డిమాండ్ చేసారు.శిబిరంలో నిరసన తెలిపిన వారిలో కమిటీ సభ్యులు నీలాచలం,జోగారావు,కేశవరావు, అప్పారావు,వైకుంఠరావు,హేమ సుందర్,శంకర్ బెహరా,కామరాజు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డియస్సీలో సత్తా చాటిన బూరగానకు అభినందన



**కొత్తూరు, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు కు చెందిన నిరుపేద బూరగాన సంతోష్ కుమార్ కు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు అభినం దిస్తూ సన్మానించారు.మెగా డియస్సీ లో యస్ జి టి ఉపాధ్యాయునిగా అర్హత సాధించి సత్తా చాటారు.చిన్న తనంలో తండ్రిని కోల్పోయిన సంతోష్ కుమార్ పట్టుదల, ఎంతో కృషి తో యస్ జి టి ఉపాధ్యాయునిగా విజయం సాధించి నందు గెడ్డవలస అభినందించారు.జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోని పేద ప్రజలకు సేవలందించి నిరుద్యోగ యువతకు మార్గదర్సుకులు గా నిలబడాలని గెడ్డవలస కోరారు. ఆయన తో సహా గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలియజేశారు . దేవస్థానం అభివృద్ధికి తోడ్పడుతూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పాలక మండల సభ్యులు సూచించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం పాలకమండలికి ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణమ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో భరద్వాజ్ ప్రతిభ



**ఆమదాలవలస, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** నీట్ జాతీయ వైద్య విద్య పరీక్షల్లో ఆమదాలవలస పట్టణంలో కృష్ణాపురం గ్రామానికి చెందిన, భవిత స్కూల్ పూర్వ విద్యార్థి పేడాడ భరద్వాజ్ ప్రతిభ కనబరిచి వైద్య విద్య చదివేందుకు ఎంపికయ్యాడు. ఆదివారం రాత్రి విడుదల చేసిన సీట్ల కేటాయింపులో ఈ మేరకు భరద్వాజ్ మిమ్స్ కళాశాలలో ప్రవేశం లభించింది. భరద్వాజ్ భవిత స్కూల్లో ఎల్కేజీ నుంచి పదో తరగతి వరకు చదివాడు. ఇంటర్మీడియట్ నారాయణ కళాశాలలో అభ్యసించాడు. నీట్ తొలి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ విద్యకు ఎంపికయ్యాడు. పూర్వ విద్యార్థి భరద్వాజ్ ని భవిత స్కూల్ కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు, డైరెక్టర్ సునీత, హెచ్ఎం వెంకటేశ్వరరావు అభినందించారు.

## పశువులను తమ స్వీయ పరిరక్షణలో ఉంచుకోవాలి

### మునిసిపల్ కమిషనర్ రామారావు



**పలాస, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** యజమానులు పశువులను తమ స్వీయ పరిరక్షణలో ఉంచుకోవాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు సూచించారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో గల పశు వులను యజమానులు తమ స్వీయ పరిరక్షణలో ఉంచుకోవాల్సిందిగా పశు వుల యజమానులకు పలుమార్లు నోటీసులను జారీ చేసి,మీటింగులను నిర్వహించి కోరినప్పటికీ కూడా వారు బేఖాతరు చేయటంతో పట్టణ ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని,వర్షాకాల పరిశుభ్రతలో భాగంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు గాను కాశీబుగ్గ మేదర వీధి, పాత ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణలో "బంజరు దొడ్డి" ని సోమవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ నడిపేన రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ పురపాలక సంఘంలో పశు వుల విచ్చలవిడి సంచారము ఎక్కువగా ఉండటం వలన ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుచున్నదని ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదుల మేరకు ఈ పురపాలక సంఘంలో "బంజరు దొడ్డి" ని ఏర్పాటు చేసి,అందులో పశు వులను ఉంచి,వాటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండుటకు గాను మంచినీటి కుండీలను,పశుగ్రాసాన్ని ఏర్పాటు చేసి,సంరక్షణకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించడం జరిగిందని కమిషనర్ రామారావు తెలిపారు.బంజరు దొడ్డిలో కట్టడి చేయబడిన పశువుల యజమానులు సదరు పశువులకు మొదటిసారిగా ఒక్కొక్క దానికి 500 వందలు,రెండవసారి 1000 రూపాయలు మూడోసారి 2000 వేలు రూపాయలును జరిమానాగా విధించబడుతుందని చెప్పారు.మరల రోడ్లపై విడిచి పెట్టినచో సదర పశువులను గోశాలలకు తరలించబడునని అదేవిధంగా ప్రజారోగ్యం దృష్ట్యా సదరు పశువుల యజమానులపై మున్సిపల్ యాక్ట్, 1965 ప్రకారం కేసులు కూడా పెట్టడం జరుగుతుందని చెప్పారు.ఇప్పటికైనా పశువుల యజమానులు అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ రామారావు హెచ్చరించారు.

## ఎరువుల పంపిణీలో (తోపులాట) గందరగోళం...

### – పోలీస్ రక్షణలో రైతులకు ఎరువు పంపిణీ..



**నరసన్నపేట, ఆగస్టు 25,** మేజర్‌న్యూస్: ఎరువుల కొరతతో విసుగు చెందిన రైతులు ఒకసారి ఆందోళన దిగారు. స్థానిక ఒక ప్రైవేటు ఎరువుల దుకాణం వద్ద సోమవారం ఈ సంఘటన జరిగింది. ఒక దశలో దుకాణదారుడు తలుపులు మూసివేయడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకొని వరుస క్రమంలో రైతులకు ఎరువులు అందే విధముగా చర్యలు చేపట్టారు. గతంలో ఎరువులకై ఇటువంటి పరిస్థితి లేదని, ప్రస్తుతం ఎరువులు కొరత రైతుల విసుగు చెందుతున్నారని, ప్రైవేట్ డీలర్లు కూడా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నారని, నచ్చినవారికి నచ్చినట్టు అమ్ముతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు తోపాటు అవసరం లేని పురుగు మందులు కొనాలని ఆంక్షలు విధించడం పట్ల రైతులలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎరువుల కొరత లేదని అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ, సరిపడా ఎరువులు దొరకడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఆసక్తికర బోధన అందించండి : ఎంఈఓ లు..

**నరసన్నపేట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు జగన్నాధపురం యారబా డు ప్రాథమిక పాఠశాలల ను సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించి, వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేకత తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎంఈఓ 2 పేడాడ దాలినాయుడు లకిమేర ప్రాథమిక పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. ప్రతి విద్యార్థికి చదవడం రాయడం తప్పనిసరిగా నేర్పించాలని, సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, విద్యార్థులకు ఆసక్తి కలిగేలా బోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు..



# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందజేసిన ఎండిఓ

**రావికమతం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలల వేతనాన్ని ఎండిఓ ఎన్. సీతారామస్వామి సోమవారం అందజేశారు. పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు ఎప్పటికప్పుడు చెల్లించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తకోట గ్రామపంచాయతీ రికార్డులు తనిఖీ చేసామని ఎండిఓ తెలిపారు . ఈ మేరకు నిధులు ఉన్నప్పటికీ నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని గుర్తించమన్నారు. ఈ ఏడాది మార్చి నుంచి జూన్ వరకు 26 మంది పారిశుధ్య కార్మికులకు ఐదు లక్షల 85 వేల రూపాయలు పంచాయతీ ఖాతా నుంచి డ్రా చేసి కార్మికుల ఇళ్లకు వెళ్లి వేతనాలు అందజేశామని తెలిపారు. స్వయంగా తాను ఇంటికి వెళ్లి వేతనాలు పంపిణీ చేయడం పట్ల పారిశుధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారన్నారు. అనంతరం టి. అర్జాపురం రైతు సేవా కేంద్రంలో ఎరువుల నిల్వ లను తనిఖీ చేశారు. పొన్నవోలు డ్వాక్రా



మహిళలకు తుని సంతలో కొనుగోలు చేసిన పాడి పశువులను పరిశీలించారు. పాడి పరిశ్రమ ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు.

## మహాసభలను విజయవంతం చేయండి

### అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం



**అచ్చుతాపురం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో తేదీ. 25...08...2025.... ఐద్వా రాష్ట్ర మహాసభలో అక్టోబర్ 13 14 15 తేదీల్లో అనంతపూర్ లో జరుగుతూ ఉన్నాయి ఆ సందర్భముగా ఈరోజు అచ్యుతాపురం నాలుగు రోడ్ల ఐద్వా ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం ఈనెల 31వ తేదీని ఐద్వా జిల్లా మహాసభలో కసింకోటలో జరుగుతూ ఉన్నాయి ఈ సభలకి అచ్యుతాపురం మండలంలో మహిళలందరూ కదిలి రావాలని సభలను జయప్రదం చేయాలని అలాగే అచ్యుతాపురంలో బ్రాండ్ ఎక్స్ లో పనిచేస్తున్న కార్మికులకి కనీస వేతన 21000 ఇవ్వాలని ఈ నాలుగు రోడ్లో మహిళలు వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు రోడ్డు విస్తీర్ణం వల్ల వాళ్ళ వ్యాపారాలకి నష్టం కలిగింది ప్రభుత్వం స్పందించి వాళ్ళందరికీ రైతు మార్కెట్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి అచ్యుతాపురం లో షాపింగ్ మాల్ లో హెూటల్ లో మహిళలు పనిచేస్తున్నారు. వాళ్ల మీద దాడి జరుగుతూ ఉంది ప్రభుత్వం స్పందించి ఆ మహిళలకు సరైన ఉపాధి కల్పించాలని ఐద్వా జిల్లా జాయింట్ సెక్రెటరీ సిహెచ్ మంగతాయారు గారు మాట్లాడుతూ అచ్యుతాపురంలో అనేక రాష్ట్రాల నుంచి వచ్చి మహిళలు ఉపాధి కోసం షాపింగ్ మాల్ లో హెూటల్లో మార్కెటింగ్ లో పనిచేస్తున్నారు. ఈరోజు వాళ్ళకి రక్షణ కరువవుతోంది ప్రభుత్వం ఆ మహిళలకి సరైన ఉపాధి కల్పించాలని మద్యం మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ వాటిని నిర్వీరం చేయాలని డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు ఇవ్వాలని మహిళలకి 33 పర్సెంట్ రిజర్వేషన్ ఇవ్వాలని ఫ్రీ బస్సులు పెంచాలని ఈ కార్యక్రమంలో ఆర్ కుమారి జే విజయ సిహెచ్ మంగతాయారి ఆర్ పార్వతి ఎస్ సుధా వి బాల తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి కార్యక్రమం గురుంచి మహిళలతో పంచకర్ల వెంకటేశ్వరరావు



**సబ్బవరం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలో సబ్బవరం గ్రామం స్త్రీ శక్తి కార్యక్రమానికి ఎస్సీ కాలనీ నుండి వచ్చిన మహిళలతో సబ్బవరం పాత రోడ్డు నుండి బయలుదేరిన ఎస్ .సి మహిళలు .పంచకర్ల వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు స్త్రీ శక్తి కార్యక్రమానికి జిల్లా దళిత చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ రావు కొన్ని ఎస్సీ గ్రామాల నుండి మహిళలను ఐదు ఆటోల్లో తీసుకురావడం జరిగింది. మహిళలందరూ ఈ కార్యక్రమానికి సబ్బవరం పాత రోడ్డు నుండి బయలుదేరడం జరిగింది. మహిళలతో పంచకర్ల వెంకటేశ్వరరావు మాట్లాడడం జరిగింది..

పంచకర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎస్సీ కాలనీ నుండి వచ్చిన మహిళలతో స్త్రీ శక్తి కార్యక్రమం మహిళలకు ఎంతో ఆర్థికంగా ఉపయోగపడుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అమల్లో భాగంగా స్త్రీ శక్తి పథకం"ఉచిత బస్సు"ఆగస్టు 15న ప్రారంభించారు. పంచకర్ల వెంకటేశ్వరరావు ఎస్సీ కాలనీ నుండి వచ్చిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గొల్లపల్లి ప్రభాకర్ రావు తీసుకువచ్చిన ఎస్సీ మహిళలను సబ్బవరం పాత రోడ్డు నుండి పెందుర్తి ఎం పిడిఓ ఆఫీస్ వద్దకు ర్యాలీలో భాగంగా తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకుడు బి. ఏ. రావు (అడ్వకేట్), మండల అధ్యక్షుడు కర్రీ కనకరాజు, యల్లపు నిర్మల, శ్రీదేవి, పాపమ్మ ,దేవుడమ్మ, బొమ్మలక్ష్మి, వంకర రమణమ్మ, గాలి రాజేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

## పంచాయతీలను కాపాడండి- సర్పంచుల ఆవేదన



**మునగపాక, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను రెండు విడతల నుండి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినా సరే ఈ కూటమి ప్రభుత్వం ఈ నిధులను మా గ్రామ పంచాయతీలకు నిధులను విడుదల చేయలేదని మునగపాక మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుందరపు తాతాజీ, మద్దాల ధనలక్ష్మి నాగప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బీసెట్టి గంగ అప్పలనాయుడు, ఆవేదన వ్యక్తం చేశారు అందువలన గ్రామపంచాయతీలలో శానిటేషన్ చేయలేకపోతున్నాము అంతేకాకుండా పారిశుధ్య కార్మికులకు ప్రతినెల జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నాము అందువలన కేంద్ర ప్రభుత్వం వారు మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను ఈ కూటమి ప్రభుత్వం మా గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే విడుదల చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ ని కలిసి మండలం గల సర్పంచులు వినతిపత్రం అందించారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, దిమ్మల అప్పారావు, కాండ్రేగుల నూకరాజు, కర్రీ వెంకట సత్యనారాయణ, మద్దాల వీరు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ




**అరకులోయ, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని గిరిజన గ్రామాల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు,విద్యార్థినీ, విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను సోమవారం పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గద్యగుడ, శిమిలిగుడ,స్వర్నాయిగుడ, నియలిగుడ తదితర గ్రామాలకు చెందిన గిరిజనులకు మట్టి వినాయక విగ్రహాలు అందజేశారు. వినాయక చవితి సందర్భంగా గిరిజనులకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేసినట్టు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి. నాగబాబు,వై. విజయలక్ష్మి, ఎం. అనితకుమారి విలేకరులకు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో ఈ విగ్రహాలు అందజేసి మట్టి వినాయక విగ్రహాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై గిరిజనులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాజు, లచ్చన్న,కామేశ్వరరావు, సోంబాబు,సురేష్,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



**నందిగాం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు అన్నారు. మండలం పెద్ద తామరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన కోటగున్నయ్య మెలియాపుట్టి మండలం గొప్పిలి ప్రాథమిక పాఠశాలకి ,కుమారి ఉపాధ్యాయునికి టెక్కలి వంశధార కాలనీ ప్రాథమిక పాఠశాలకి బదిలీ కావడంతో గ్రామస్తులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు గ్రామ పెద్దలు తమరే దేవేంద్రరావు పోలాకి దిల్లేశ్వరరావు ఇద్దరు ఉపాధ్యాయులకు దుశ్శాలువతో సన్మానించి సత్కరించారు ప్రధానోపాధ్యాయుని హైమావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ,పెద్దలు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకం లాభదాయకం




**నందిగాం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** తేనెటీగలు పెంచి తేనె తీస్తే లాభదాయకంగా ఉంటుందని హైదరాబాద్కు చెందిన హంబుల్ బి సంస్థ ఆర్గనైజర్ ప్రభాకర్ రావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం మనోరత్నం అధ్యక్షతన మహిళా రైతులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. తేనెటీగలు ఎలా పెంచాలన్న విషయాన్ని విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, పాల్గొన్నారు,పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులుగా ఎంపికైన పూర్వ విద్యార్థులుకు అభినందనలు ..





**నరసన్నపేట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ముద్దాడ రమ్య, వాన స్వాతి డీఎస్సీ 2025 లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించి తమ సత్తా చాటారని ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు తెలియజేశారు. వీరి ఇరువురికి అభినందనలు తెలియజేశారు. రావుల వలస గ్రామానికి చెందిన ముద్దాడ రమ్య స్కూల్ అసిస్టెంట్ బయాలజీ విభాగంలో 5 ర్యాంక్ సాధించారని, జిల్లేడు వలస గ్రామానికి చెందిన వాన స్వాతి ఎస్ జి టి 8వ ర్యాంక్ సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికయ్యారని వీరు ఇరువురు వ్యవసాయ కుటుంబానికి చెందిన వారని అన్నారు. 2012- 2017 మధ్య కాలంలో నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9,10 తరగతి తరగతులు చదువుకున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఉపాధ్యాయ వృత్తికి ఎంపిక అవ్వడం అభినందించదగ్గ విషయమని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అనేదానికి వీరిద్దరూ గొప్ప ఉదాహరణగా పేర్కొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**కొత్తూరు, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న క్యూ ఆర్ స్మార్ట్ రేషన్ కార్డులు తహసీల్దార్ కోప్పల బాలకృష్ణ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి అధ్యక్షత వహించారు. ఈ కార్డులలో కార్డు దారుని పేరుతో సహా కుటుంబ సభ్యులు పేర్లు ఉంటాయి. మండలం లో 61 రేషన్ డిపోల ద్వారా 22,156 కార్డులు పంపిణీ చేయాల్సి ఉండగా 21,551 కార్డులు తహసీల్దార్ కార్యాలయం కు చేరుకొన్నాయి. ఈ కార్యక్రమం లో కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ, ఆగతముడి మాధవరావు, ఆగతముడి అరుణ్ కుమార్,గోగుల ప్రసాద నాయుడు, సి హెచ్ రాము ముగితి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కళింగ వైశ్య అసోసియేషన్లో జిల్లావాసులకు స్థానం

**కోటబొమ్మాళి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** తెలంగాణ కళింగ వైశ్య అసోసియేషన్లో జిల్లావాసులకు స్థానం దక్కడం సంతోషంగా ఉందని కోటబొమ్మాళి మేజరు పంచాయ తికి చెందిన సకలభక్తులు గంగారావు సోమవారం తెలిపారు. అసోసియేషన్లో హిరమండలంకు చెందిన కెంగువ సోమేశ్వరరావు, కె.బి.సి రమేష్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా, కోశాధికారిగా కళింగపట్నంకు చెందిన పొట్నూరు ఆనందరావును, కార్యనిర్వాహక సభ్యులుగా కోటబొమ్మాళికి చెందిన సకలభక్తుల గంగారావు, పొట్నూరు ఆశోక్కుమార్ పిన్నింటిపేట, శ్రీకాకుళం కు చెందిన బెల్లాం సుబిద్ధిని స్థానిక దక్కిందని ఆయన తెలిపారు.

## ప్రజా ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** పబ్లిక్ గ్రీవెన్స్ లో స్వీకరించే ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన విచారణ జరిపి,పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 55 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా వృద్ధులు వికలాంగుల అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి గారు అధికారులు ఆదేశించారు. పిర్యాదులు వివరాలు మొత్తం 55 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, మోసపూరితమైన, ఆస్తి తగాదాల,సివిల్, ఇతరత్రా అంశాలపై స్వీకరించాను.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### సీనియర్ న్యాయవాది కామేశ్వరరావు పట్నాయక్

**పలాస, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం అని పలాస జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు సీనియర్ న్యాయవాది బలివాడ.కామేశ్వరరావు పట్నాయక్ అన్నారు.రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ వారి ఆదేశాలపై అధ్యక్షులు,మండల న్యాయ సేవా సంఘం మరియు జూనియర్ సివిల్ జడ్జి పలాస వారి సూచనలపై గిరిజన ప్రాంతాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా పలాస మండలం తర్లకోట పంచాయతీలో గల దానగోర గ్రామంలో




సోమవారం గిరిజనుల సంక్షేమ పథకాలు మరియు బాల్య వివాహాల నిషేధ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ న్యాయవాది బలివాడ కామేశ్వరరావు పట్నాయక్ గిరిజనులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలన్ని సరిగా అమలు జరుగుతున్నాయా లేదా అదే విధంగా గిరిజనులకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారా లేదా మరియు ప్రత్యేక అంశాలపై వారికి అవగాహన కల్పించడం కొరకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా గిరిజన ప్రాంతాలలో ఉన్న ప్రజలకు వైద్య,విద్య సదుపాయాలు సరిగా అందుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆదర్శ పథకం,వాటర్షెడ్డు పథకము అదే కాకుండా వారికి అందిస్తున్న ఇతర పథకాలపై కూడా అవగాహన కల్పించారు.యువతకు వివిధ రంగాలలో ఉపాధి శిక్షణను ప్రభుత్వం అందిస్తుంది,ఆ ట్రయినింగ్ లను పొంది యువత ఉద్యోగాలు,ఉపాధి పొందవచ్చని తెలిపారు.అదే విధంగా బాల్య వివాహలు నిషేధమని,18 సంవత్సరాలు నిండని వారికి వివాహం చేస్తే అది నేరం అని,రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష,జరిమానాలు ఉన్నాయని చెప్పారు. అంతే కాకుండా బాలలు అందరూ చదువుకుని, ఆర్థిక స్వావలంబన పొందాలని, 18 ఏళ్ళు లేదా 20 ఏళ్ళు నిండిన తర్వాత మాత్రమే వివాహానికి సిద్ధం కావాలని చెప్పారు.అదే విధంగా ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్ లను గిరిజనులు,షెడ్యూల్ తరగతుల ప్రజలు పొంది అభివృద్ధి చెందాలని కోరారు.మండల న్యాయ సేవా సంఘం పలాస ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో వుంటాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు కె.లోకేశ్వర రావు, జిఎం ఎస్ అనిల్ రాజు, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పంచాయతీ సెక్రటరీ సుధాకర్,సిఎఫ్. సుహాసిని తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏడాది కాలంలో హామీలు పూర్తి చేసిన ప్రభుత్వం "తెదేపా"

## తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు



**చింతపల్లి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏడాది కాలంలోనే పూర్తిచేసిన ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని తెదేపా ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగ భూషణం, గ్రామ కమిటీ అధ్య క్షుడు రీమల ఆనందరావు లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నా రన్నారు. అర్హు లైన పెన్షనర్లకు వేల నుంచి 3 వేల రూపాయలుగా పెంచేం దుకు ఆ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందన్నారు. అదే తమ ప్రభుత్వంలో ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి వృద్దులు, వితంతువులకు నెలకు 4000 రూపాయలు చొప్పున, విక లాంగులు, దివ్యాంగులకు నెలకు 6000 రూపాయలు చొప్పున, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు నెలకు పదివేల రూపాయల చొప్పున, మంచానికే పరి మితమైన వ్యాధిగ్రస్తులకు నెలకు 15వేల రూపాయలు చొప్పున అంది స్తున్న ఏకైక ప్రభుత్వం తెదేపా ప్రభుత్వ మని, ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దేశంలో ఒకే ఒక్క ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముందుచూపు ఉన్న విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నాయ కుల దుందు దుకు ప్రసంగా లకు చెక్ పెట్టాలనే ఏకైక లక్ష్యంతో ఎన్నికలకు ముందే సూపర్ సిక్స్ పథకాలను పెట్టి ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా తిరుగు లేని శక్తిగా నిలిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ లను ఏడాది కాలంలోనే పూర్తి చేసి సూపర్ హిట్ ప్రభుత్వంగా ఉన్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని తెదేపా ప్రభుత్వం అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో సమిష్టిగా కృషిచేసి మండలంలోని 17 పంచాయ తీలలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకు నేందుకు పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషిచేసి సత్తలి తాలు సాధించాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు.

### బ్రహ్మకుమారిస్ సంస్థ విశ్వబంధుత్వ దినోత్సవం సందర్భంగా
## మెగా రక్తదాన శిబిరం శిబిరం



**అచ్యుతాపురం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం గ్రామములో బ్రహ్మకుమారిస్ సంస్థ విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరంను రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు వడిశల ఈశ్వరరావు, రామనేని చౌదరి, కాసుబాబు, బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు శృతి, శాంతి, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి 10వ బ్యాచ్ విద్యార్థులు సహాయం



**మునగపాక, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి కస్పా అప్పలనాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం 25000 రూపాయలు, అందజేశారు, మునగపాక గ్రామానికి చెందిన కస్పా అప్పలనాయుడు దువ్వాడ వి ఈ పి జెడ్ కంపెనీలో పని చేస్తున్నాడు పని ముగిసిన వెంటనే ఇంటికి వచ్చేందుకు మార్గమధ్యంలో కూర్మన్నపాలెం ఆర్టీసీ బస్సులో ఎక్కి కూర్చుని ఉన్నాడు అనకాపల్లి దగ్గరలో వచ్చే ఆర్టీసీ బస్సు ఫ్రంట్ వీల్ టైరు పేలిపోయి అప్పలనాయుడు కు రెండు కాళ్లు ఐదు చోట్ల విరిగిపోవడం జరిగింది . అతను ఆరోగ్య నిమిత్తం రెండు కాళ్లు ఆపరేషన్ చేసి ఐదు చోట్ల కాళ్లు అతకడం జరిగింది. వారి కుటుంబానికి మా పూర్వ విద్యార్థుల నుంచి సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లా జగదీష్, టెక్కలి అప్పలనాయుడు, ఉల్లూరి రాము, దాడి అరుణ్ కుమార్, బొడ్డేటి చంద్రశేఖర్, కస్పా శ్రీను మరియు మిత్రులు ఉన్నారు.

### అంజలి శనివారం పంచాయతీలో
## పీసా ఎన్నికలు ప్రశాంతం...

### పీసా కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం



**చింతపల్లి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండలంలోని మారుమూల పంచాయతీ అయిన అంజలి శనివారం గ్రామ పంచాయతీ లో పీసా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఆ పంచాయ తీ పీఎస్ ఆ కమిటీ ఉపాధ్యక్షు నిగా లకే చిన్నరామస్వామి కార్యదర్శిగా పూజారి రమేష్ నాయుడులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భం గా నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షు, కార్యదర్శులు మాట్లాడుతూ తమను నమ్మి, తమ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా గిరిజన చట్టాలు, హక్కుల పరిరక్షణకు అందరి సహకారంతో కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమం లో ఆ పంచాయతీ సర్పంచ్ పెట్ల పోతురాజు, ఉప సర్పంచ్ కిముడు ఉత్తరకుమారి, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, తెదేపా సీనియర్ నాయకులు , యూనిట్ ఇంచార్జి కిముడు. పరమేశ్వరావు, మండల కమిటీ సభ్యులు కిముడు నారాయణ రావు, వి.మత్స్య కొండ, వార్డ్ సభ్యుడు లకే రామస్వామి, లకే చిన్నబాబు, అధిక సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ శిర్డి సాయినాధుని ఆలయ
## 12వ వార్షికోత్సవం



**కశింకోట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** కశింకోట మండలంలో వల్లపు సోమవారం గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ శిరిడి సాయినాధుని ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు.ఉదయం నుండి శ్రీ షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంకా శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరిపారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, కొణతాల రామకృష్ణ,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు, అనకాపల్లి నియోజవర్గ జనసేన ఇన్చార్జ్ భీమరశెట్టి రామకృష్ణ తదితరులు శ్రీ సాయినాధుని దర్శించుకున్నారు. వీరిని గొంతిన శ్రీనివాసరావు సాలువాలు కప్పి జ్ఞాపకాలు అందజేసి సత్కరించారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారిని గ్రామపుర వీధులలో ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొంతిన నాగరత్నం, గొంతిన నాయుడు, నారిపల్లి ప్రసాద్, సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు 60 వేల కంప్యూటర్ వితరణ



**కశింకోట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కశింకోట జడ్పీ గర్ల్స్ హైస్కూల్ కు 60 వేల రూపాయలు విలువైన కంప్యూటర్, ఆల్ ఇన్ వన్ ప్రింటర్ ను సాగర్ సిమెంట్ యాజమాన్యం వారు జిఎం ఎన్ వి ప్రసాద్, పాండురంగారావు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**కోటబొమ్మాళి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మేజరు పంచాయతీ వైశ్యవీధికి చెందిన మల్లా రమేష్ (55) విద్యుత్ ఘాతంతో సోమవారం సాయంత్రం మృతి చెందాడు. స్థానికులు సమాచారం మేరకు రమేష్ గత కొన్నేళ్ళుగా చిన్న పిండిమిల్లు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడని, అందులో భాగంగా మంగళవారం గ్రామస్థులు తీసుకువచ్చిన పిండిని ఆడి, మిషన్ ఆపేందుకు వెళ్ళి బటన్ నొక్కడంతో కరెంట్ షాకు తగిలి కిందపడిపోయి అక్కడకక్కడే మృతి చెందాడు. మృతుడుకు భార్య వాణి, ఇద్దరు కుమార్తెలు వెన్నెల, అఖిలు ఉన్నారు. వెన్నెలాకు వివాహం కాగా, అఖిల డిగ్రి చదువుతుందని స్థానికులు తెలిపారు. ఈ మేరకు మృత దేహాన్ని స్థానిక సామాజిక అసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు.

# స్మార్ట్ బియ్యం కార్డులు పంపిణీ



**మెలియాపుట్టి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు అర్హులైన కుటుంబాల్లో మహిళ పేరిట, క్యూఆర్ కోడ్తో కూడిన స్మార్ట్ రైస్ కార్డులు అందు బాటులోకి వచ్చాయి.సోమవారం మెలియాపుట్టి మండలంలోని గోడ్డూరు గ్రామంలో స్మార్ట్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి లబ్దిదారుని ఇంటికి వెళ్లి ఈ స్మార్ట్ కార్డులను అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు , అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన వికలాంగుల పింఛనులను పునరుద్ధరించాలి

**"వెలమల బాలరాజు"..**





**హిరమండలం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో నిలిపివేసిన వికలాంగుల పింఛను లను పునరుద్ధరించమంటూ శ్రీకాకుళం జిల్లా వికలాంగుల అధ్యక్షుడు,వెలమల బాలరాజు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక వికలాంగుల పింఛన్లు వస్తున్నాయని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో వందలాది మందికి వికలాంగుల పింఛన్లు నిలిపివేసిందని, దీనితో, ఎందరో వికలాంగులు ఆర్థికంగా, మానసికంగా, ఇబ్బంది పడడమే కాక చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన వాపోయారు.

# పలాస సాయి శిరీష డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

### 16 పరిశ్రమల్లో 750 మందికి ఉపాధి కల్పించేందుకు ఇంటర్వ్యూలు

### అధికసంఖ్యలో పాల్గొన్న యువతి యువకులు

### మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



**పలాస, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ సాయి శిరీష డిగ్రీ కళాశాల లో సోమవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారిచే నిర్వహించిన మెగా జాబ్ మేళా విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళా లో 16 ప్రముఖ కంపెనీలు హాజరై తమకు కావలసిన అభ్యర్థులను వారిలో ఉండే నైపుణ్యాన్ని పరీక్షించి ఎంపిక చేశారు. ఈ జాబ్ మేళాకు 531 మంది హాజరు కాగా అందులో 207 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళా ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబు రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించాలని సదుద్దేశంతో ఈ జాబ్ మేళాను రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారిచే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున అర్హత కలిగిన యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. అలాగే టిడిపి జనరల్ సెక్రెటరీ పీరికట్ల విఠల్ రావు మాట్లాడుతూ పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని అనే సంకల్పంలో భాగంగా తమ నియోజకవర్గ పరిధిలో ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరిగింది అని కనుక యువతి యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ యు.సాయికుమార్ మాట్లాడుతూ దేశంలో గల వివిధ కంపెనీలకు నైపుణ్యం కలిగిన యువత కావాలని, అందుకు అవసరమైన అభ్యర్థులను ఎంపిక చేసుకొనుటకు ప్రాంతాలవారీగా ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సభలో శ్రీ సాయి శిరీష డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బమ్మిడి. చంద్రశేఖర రావు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె. మేగారావు,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.ఈశ్వరరావు,జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాలి.కృష్ణారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు కోరికాన.శంకర్ రావు,కె.ప్రమోద్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం.వంశీకృష్ణ, స్కిల్ డెవలప్మెంట్స్ సిబ్బంది మరియు కళాశాల అకాడమిక్ అడ్వైజర్ హనుమంతు.డిల్లేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ జె.శ్రీనివాసరావు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలు ఏర్పాటులో భద్రత నిబంధనలు పాటించాలి

### ఎటువంటి చలనాలు చెల్లించకుండా ఉచితంగా పోలీసు వారు అనుమతులు పొందండి

### శ్రీకాకుళం టౌన్ డిఎస్పి సిహెచ్ వివేకానంద



**శ్రీకాకుళం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటుకు ఎటువంటి చలానా చెల్లించకుండా ఉచితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన ఆన్లైన్లో https://ganeshutsav.net ద్వారా పోలీసు వారి అనుమతులు పొంది పోలీస్ శాఖ జారీ చేసిన భద్రత నిబంధనలు జాగ్రత్తలు కమిటీ నిర్వాహకులు తూచా తప్పకుండా పాటించాలని ఈ మేరకు సోమవారం శ్రీకాకుళం టౌన్ డిఎస్పి సిహెచ్ వివేకానంద ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ/ పందిళ్ళు/ మండపాలు ఏర్పాటకు ఆన్లైన్లో https://ganeshutsav.net ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ వారి ముందస్తు అనుమతులు పొందాలి. ఫైర్,విద్యుత్ శాఖల అనుమతితో పాటు వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు / మండపాలు వద్ద ఇసుక మరియు నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. నిమజ్జన సమయంలో విద్యుత్ తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను కూడా తెలియజేయాల్సి ఉంటుంది. పోలీసులు అనుమతించిన నిమజ్జన మార్గాలలోనే విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకొని వెళ్లాలి. భద్రత దృష్ట్యా పోలీసు వారితో నిమజ్జన కమిటీ సభ్యులు సమన్వయం చేసుకుంటూ నిమజ్జన కార్యక్రమానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులంటే చిన్నచూపా?

### పింఛన్లు కోత పెట్టి దివ్యాంగులను రోడ్డున పడేస్తున్న ప్రభుత్వం




**పాతపట్నం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, వారి పింఛన్లను అన్యాయంగా రద్దు చేస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, లక్షలాది పింఛన్లు ఏకపక్షంగా తొలగించి వారి జీవితాలను నాశనం చేస్తోందన్నారు. అర్హులైనప్పటికీ, ఎటువంటి సరైన కారణాలు చూపకుండా పింఛన్లు తొలగించడం దారుణమన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది దివ్యాంగులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దివ్యాంగులకు పూర్తి అండగా నిలిచిందని, పింఛన్లను పెంచి వారి ఆత్మగౌరవాన్ని కాపాడిందని గుర్తు చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత పింఛన్ల తొలగింపుతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది మానవత్వానికి విరుద్ధమని అన్నారు. జగనన్న ప్రభుత్వం దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి, ఒక్క పింఛన్‌ను కూడా తొలగించలేదన్నారు. అయితే, ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం వృద్ధులు, వితంతువుల పింఛన్ల మాదిరిగానే దివ్యాంగుల పింఛన్లకు కూడా కోత విధించి, వారి జీవితాలను దుర్భరం చేస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రీ-వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తోందని 100 శాతం వైకల్యం ఉన్నవారిని కూడా ప్రభుత్వ ఆసుపత్రులకు పిలిపించి అమానుషంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పింఛన్లను రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. చాలామంది దివ్యాంగులు నెలవారీ అవసరాలను తీర్చుకోవడానికి ఈ పింఛన్లపైనే ఆధారపడి జీవిస్తున్నారని, ఇలాంటి సమయంలో పింఛన్లు రద్దు చేయడం వారిని రోడ్డున పడేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. "మళ్లీ మళ్లీ సదరం సర్టిఫికెట్లు తీసుకురమ్మని, వైద్య పరీక్షలు చేయించుకోవాలని దివ్యాంగులను వేధిస్తున్నారు. అంతేకాకుండా, వారి వైకల్య శాతాన్ని కుదించి వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు". అనేక జిల్లాల్లో వేలాది మంది లబ్ధిదారులకు 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉందని, అందువల్ల పింఛన్‌కు అనర్హులని నోటీసులు జారీ అవుతున్నాయన్నారు. గతంలో ఎలాంటి సమస్యలు లేకుండా పింఛన్లు పొందుతున్న దివ్యాంగులను చంద్రబాబు ప్రభుత్వం నిస్సహాయ స్థితిలోకి నెట్టిందని, దీనితో దివ్యాంగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు.

## జనసేన మీడియా సమన్వయ కమిటీ సభ్యునిగా తోట నగేష్ నియామకం



**పాయకరావుపేట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** విశాఖ జివిఎంసి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద ఈ నెల 30వ తేదీన జరగనున్న జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మీడియా సమన్వయ కమిటీ సభ్యునిగా జనసేన పార్టీ శ్రేణులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోటనగేష్ ను పార్టీ అధిష్టానం నియమించింది. తోటనగేష్ సమర్థతను పార్టీ అధిష్టానం గుర్తించి మీడియా సమన్వయ కమిటీ సభ్యునిగా బాధ్యతలు అప్పగించింది. జనసేన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో ఎంతో విశిష్టతను సంతరించుకోనుంది.

## మెడికల్ సీటు కేటాయింపుతో లక్ష్యాన్ని సాధించిన జగన్మోహిని



**రావికమతం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండలంలో కవ్వగుంట పంచాయతీ శివారు బుడ్డిబంద గ్రామానికి చెందిన గోళ్ళ జగన్మోహిని కి రాజమహేంద్రవరం జి ఎస్ ఎల్ ఆర్ మెడికల్ కాలేజీలో సీటు కేటాయిస్తూ డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్ సైన్సెస్ నుంచి సమాచారం వచ్చింది. జగన్మోహిని ఏడేళ్ల వయసులో తండ్రి చనిపోగా తల్లి ముత్యాలమ్మ కాయకష్టం తో కుమార్తెను పెంచి పెద్ద చేసింది. ప్రాథమిక విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ పాఠశాలలో జగన్మోహిని చదువుకుంది. ఇంటర్మీడియట్ తర్వాత వివిధ కోర్సులో జాయిన్ అవ్వాలని బంధువులు స్నేహితులు సూచించినప్పటికీ మెడికల్ సీట్ లక్ష్యం తో బంధువుల సహాయంతో ఏడాది పాటు ప్రైవేటు కోచింగ్ సెంటర్లో నీట్ ప్రవేశపరీక్ష పై తర్ఫీదు పొందింది. ఈ మేరకు ఆమెకు నీట్ లో 3052 ర్యాంకు తెచ్చుకుంది. దీని ఆధారంగా ఎస్టి కోటలో ఆమెకు ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం లో జాయిన్ కావాలని ఉత్తర్వులు అందేయి.

## నవోదయ కోచింగ్ స్టడీ మెటీరియల్ పంపిణీ



**పాయకరావుపేట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట చిత్రమందిర్ థియేటర్ వెనక ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్లో ఐదవ తరగతి స్టూడెంట్స్ కు నవోదయ కోచింగ్ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ నవోదయ స్టడీ మెటీరియల్ బుక్స్ ను యల్లపు సతీష్ అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ సెక్రటరీ ముంజులూరి దుర్గాప్రసాద్, జి. దిలీప్ కుమార్, ఎస్. అనంతలక్ష్మి, డి. కిరణ్ కుమార్, కె. రమాదేవి, ఎం. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంచి క్రీడాకారులను తయారు చేయాలి...

**● జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** జిల్లాలో క్రీడాలను ప్రోత్సహించి, మంచి క్రీడాకారులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ కన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి జిల్లా క్రీడా అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లభిస్తే అద్భుతంగా రాణిస్తారన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. యువత వ్యాసనాలకు బానిసకాకుండా క్రీడాల వైపు మొగ్గు చూపే విదంగా క్రీడా మైదానాలు సిద్ధం చెయ్యాలని కమిటీ సభ్యులకు సూచించారు. నర్సీపట్నం, అనకాపల్లి మున్సిపాలిటీ పరిధిలో భూమిని సేకరించి ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో మోడల్లో స్విమ్మింగ్ పూల్కు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని నర్సీపట్నం, అనకాపల్లి మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలోని గుర్తించిన 15 మండల కేంద్రాల్లో 20 సెంట్లు చొప్పున భూమిని సేకరించడం జసరిగిందన్నారు. వీటిని సమగ్రంగా పరిశీలించి వాలీబాల్ కోర్టులు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని జెడ్పి సిఇఒను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి మాటాడుతూ కలెక్టర్ పికెల్ బాల్ కోర్టు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయుటకు స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించామని ఏ పి విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద కు ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, జిల్లా క్రీడాలు అభివృద్ధి అధికారి ఎల్ వెంకట రమణ, జెడ్పి డిప్యూటీ సిఇఒ రాజకుమార్ , డి పి ఒ సందీప్, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి మంజుల వాణి, డ్వామా పీడీ పూర్ణిమా దేవి, యలమంచిలి, అనకాపల్లి, నర్సీపట్నం మునిసిపల్ కమిషనర్లు, ఎపిఐఐసి డిప్యూటీ మేనేజర్ రాజశేఖర్, సమగ్ర శిక్ష కార్యనిర్వాక ఇంజనీర్ నరసింహమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సహకార సంఘ అధ్యక్షుడు అభినందించిన ఎంపీ రమేష్



**రావికమతం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా నామినేట్ అయిన మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గూటాల చిన్న ను ఎంపీ సీఎం రమేష్ అభినందించారు. పార్టీ క్యాంపు కార్యాలయానికి రావాలని ఆహ్వానం మేరకు చిన్న మంగళవారం అనకాపల్లి వెళ్లారు. ఈ సందర్భంగా చిన్న కు సీఎం రమేష్ దిశా నిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల నాటికి రావికమతం మండలంలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. అలాగే మేడివాడ సహకార సంఘాన్ని లాభాల బాటలో నడిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు వెదురుపర్తి హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



**కశింకోట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** ఇటీవల లంకెలపాలెంలో జూనియర్ టెన్నికాయిట్ ఎంపికలు జరిగాయని పాఠశాల పీడీ ఏ .నూకరాజు సోమవారం తెలిపారు. ఈ ఎంపికలో మండలంలోని వెదురుపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జూనియర్ విభాగంలో ఎన్. సుజిత, సబ్ జూనియర్ విభాగంలో ఏ హాసిని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు వచ్చే నెలలో ప్రకాశం జిల్లాలో జరుగు పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## డీఎస్సీ ఫలితాల్లో మూడు ఉద్యోగాలు సాధించిన లోవరాజు



**దేవరాపల్లి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** తాజాగా వెలువడిన డిఎస్సీ 2025 ఫలితాల్లో విశాఖపట్నంకు చెందిన సత్యడా లోవరాజు ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. వరుసగా మూడు విభాగాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి హాట్రిక్ సాధించడం పట్ల లోవరాజు ఆనందం వ్యక్తం చేశాడు. ఈ యువకుడు స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ లో 40 వ ర్యాంకు, టీజీటీ సైన్స్ రెసిడెన్షియల్ జోన్ 1 లో 70వ ర్యాంక్, టీజీటీ మోడల్ స్కూల్ జోన్ 1 కేటగిరిలో 120 ర్యాంకు సాధించి ఆప్షన్ లో స్కూల్ అసిస్టెంట్ బయాలజికల్ సైన్స్ ను ఎంపిక చేసుకున్నట్లు లోవరాజు ఈ సందర్భంగా తెలిపారు.

## జెడ్పిటిసీ నిధులతో కాలువ నిర్మాణానికి భూమి పూజ



**దేవరాపల్లి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండలంలోని తోటాడ పంచాయతీ గవర్ల అనకాపల్లి గ్రామంలో ఇటీవల నిర్మించిన రింగ్ రోడ్డుకు ఆనుకొని ఆవ కాలువ వరకు జె.డ్పి.టి.సీ. పెంటకోట స్వామి సత్యనారాయణ, నిధులు రూ.5 లక్షలతో చేపట్టనున్న కాలువ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, ఎం.పీ.టీ.సీ. కాండ్రేగుల. వెంకటలక్ష్మి, సీనియర్ నాయకులు షేక్ ఇస్మాయిల్ కూటమి నాయకులు తదితరులు పనులకు శ్రీకారం చుట్టారు. ప్రజల అవసరాన్ని గుర్తించి నిధులు మంజూరు చేసిన జెడ్పిటిసీకి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి...మరో ప్రాణం కాపాడండి....

### బ్రహ్మకుమారి బేబీ మోహిని



**హిరమండలం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** విశ్వబంధోత్సవ దినోత్సవం సందర్భంగా సోమవారం హిరమండలం బ్రహ్మకుమారిల సేవా కేంద్రం ఇన్చార్జి బేబీ మోహిని ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడపడుచులు, రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి చాపర నుండి రాజమోహిని బ్రహ్మకుమారి సుధారాణి, పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు,హిరమండలంలోని, లాడి భాస్కరరావు, మండల టిడిపి పట్టణ అధ్యక్షుడు డా'పోతిరెడ్డి శ్రీధర్,, అందవరపు సురేష్, రెడ్ క్రాస్ సొసైటీ తరఫున చైతన్య, రమణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు..



**జలుమూరు, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** జలుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మూడవ సాధారణ సమావేశం నకు మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యాలయంలో సమావేశ పు గది, రహదారులు, ప్రహరీ నిర్మాణానికి, సరుకులు ఉంచడానికి గోడౌన్స్ వంటి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, వెలమల చంద్రభూషణరావు, ఏడి ఎల్.వి మధు, కార్యదర్శి బి శారద, కంప్యూటర్ ఆపరేటర్ గోవిందరావు, డైరెక్టర్లు, మెంబర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ



**డుంబ్రిగుడ, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని అంబిక ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు 40జాతీయ నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రాలపై తీసుకోవలసిన పలు జాగ్రత్తలు, నేత్రదానం వల్ల ఉపయోగాలు వంటి అంశాలపై అవగాహన పరుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీతో యువత కలను నిజం చేసిన విద్యాశాఖ మంత్రి లోకేష్

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులి


### డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించిన జగన్ రెడ్డి

### ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ అని చెప్పి యువతను మోసం చేసిన వైకాపా

### ఐదేళ్ల వైకాపా పాలనలో 6,100 పోస్టులు మాత్రమే తీసి యువతను మోసం చేశారు

**కోటబొమ్మాళి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులతో పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించడం ద్వారా యువతకు న్యాయం చేస్తూ, విద్యారంగానికి నూతన ఉజ్వల భవిష్యత్తు తెచ్చినందుకు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ని, కూటమి ప్రభుత్వాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టి, ఉద్యోగాల కలను నిజం చేయడం మంత్రి లోకేష్ గారి నాయకత్వం వల్లే సాధ్యమైంది అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగుల అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇవ్వడం ద్వారా వెనుకబడిన వర్గాలందరికీ కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొన్నారు. విద్యారంగంలో మౌలిక సదుపాయాలు, సరిపడ ఉపాధ్యాయులు ఉండేలా లోకేష్ గారు కృషి చేయడం వల్లే విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతమవుతుందని అన్నారు.

2014-19లో టీడీపీ ప్రభుత్వం 2 డీఎస్సీలు జరిపి 18 వేలకుపైగా పోస్టులు భర్తీ చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు హయాంలో మొత్తం 13 డీఎస్సీల ద్వారా 1,80,000 పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం చరిత్రలో నిలిచిపోయిందని తెలిపారు. ఈ రోజు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో అధిక శాతం మంది ఆ కాలంలోనే ఉద్యోగాలు పొందారని చెప్పారు. అదే సమయంలో గత వైకాపా పాలనలో విద్యా రంగం కూలిపోయిందని, ఐదు సంవత్సరాల పాటు ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా, చివర్లో కేవలం 6,100 పోస్టులతో మోసం చేశారని విమర్శించారు. డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించిన జగన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం, మంత్రి లోకేష్ దృఢ సంకల్పం వల్లే విద్యా రంగంలో కొత్త వెలుగులు ప్రసరించాయని కొనియాడారు. ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీ నిర్వహించి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ, విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.



## అభివృద్ధి సంక్షేమం కూటమి లక్ష్యం..



**జలుమూరు, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మండలంలోని చల్లవానిపేట సచివాలయ ఆవరణలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు స్థానిక ఎమ్మార్వో జే రామారావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ అభివృద్ధి- సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తల్లికి వందనం, దీపం పథకం, స్త్రీ శక్తి,అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా మహిళలు, రైతులు, పేద కుటుంబాల అందరికీ ప్రభుత్వము అండగా నిలుస్తుందని అన్నారు. ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు కూడా మరింత పారదర్శకత్వంతో, వేగవంతముగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వము ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జే రామారావు మాట్లాడుతూ స్మార్ట్ కార్డు వలన కలుగు ప్రయోజనాలను లబ్ధిదారులకు సవివరముగా వివరించారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ పంచిరెడ్డి రామచందర్రావు ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, వెలమల చంద్రభూషణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, ఎంపీటీసీ ప్రతినిధి విజయ్ కుమార్, వెళు తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, సి ఎస్ డి టి షరీఫ్, ఆర్ ఐ కిరణ్, సర్పంచ్ తమన్న గారు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల పట్ల ఆనందిస్తున్న ప్రజలు

**సారవకోట, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( బొంతు) పరిధిలో వైద్యులు సుస్మిత మరియు సుధారాణి వైద్యులుగా విధులు నిర్వహిస్తున్నారు డాక్టర్ సుస్మిత స్థానికంగా అద్దె ఇంట్లో నివసిస్తున్నారు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 29,000 జనాభా కలిగి ఉన్నారు 10 సచివాలయాలు కలిగి ఉన్నాయి చుట్టుపక్కల గిరిజన గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉన్నాయి రోజుకి 45 నుండి 50 రోజులు వరకు వచ్చి వైద్య సేవలు వినియోగించుకుంటున్నారు గత ఏడాది 2024 ఏప్రిల్ నుండి ఈ ఏడాది ఆగస్టు 2005 మధ్యలో 18 మంది గర్భిణీలు ఇక్కడే డెలివరీ చేయించడం జరిగింది గత వారం పాము కాటుకు గురి అయ్యే ఆరుగురు వ్యక్తులకుసకాలంలో వైద్య సేవలు అందించిప్రాణాలు కాపాడడం జరిగింది ఈ సీజన్లో నెలకు కనీసం ఒకటి రెండు పాము కాటుకు గురయ్యే బాధితులు వస్తుంటారు కుక్కలు కాటు వలన బాధితులు నెలకు కనీసం నాలుగు నుండి ఐదుగురు వస్తుంటారు కోతి కోట వలన ఒకరు వైద్య సేవలు పొందారు సాధారణ సేవలకు నిత్యం రోగులు వస్తుంటారు ఈ ఆరోగ్య కేంద్రం ప్రధాన రహదారి ప్రక్కనే ఉండడం వలన ఎక్కువగా యాక్సిడెంట్ కేసులు వస్తుండడం వలన సకాలంలో వైద్య సేవలు అందించి మెరుగైన వైద్య సేవలు కోసం హయ్యర్ సెంటర్ కి రిఫర్ చేస్తుంటారు చుట్టుపక్కల గ్రానైట్ క్వారీల్లో పనిచేసిన కూలీలు గ్రానైట్ యాజమాన్యం సిబ్బంది వచ్చి ఇక్కడ వైద్య సేవలు పొందుతుంటారు పీహెచ్సీ పరిధిలో ఉండవలసిన అన్ని రకాల రక్త పరీక్షలు ఇతర పరీక్షలు అన్నీ అందుబాటులో ఉన్నాయి చుట్టుపక్కల ఉన్న గర్భిణీ స్త్రీలు ఇక్కడే వైద్య సేవలు పొందుతున్నట్లు తెలిపారుముఖ్యంగా డాక్టర్ సుస్మిత స్థానికంగానే ఉండడం వలన ప్రజలకు ఏ సమయంలోనైనా వైద్య సేవలు అందడం వలన రోగులకు ఎంతో మేలు జరుగుతుందని అందించిన సేవలు పట్ల ప్రజలు అభినందిస్తున్నట్లు తెలియజేస్తున్నారు.



## అనకాపల్లిలో 126 అడుగుల గణపతి విగ్రహాన్ని సందర్శించిన ఎంపీ డాక్టర్ సి.ఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీ సంపత్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టించబోయే 126 అడుగుల భారీ లక్ష్మీ గణపతి విగ్రహాన్ని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ ముందుగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాన్ని విజయవంతం చేస్తున్న కమిటీ సభ్యులను అభినందిస్తూ మొదటి నుంచి సహకారం అందిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ను అభినందిస్తూ వినాయక విగ్రహం కమిటీ సభ్యులు ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం కూటమి నాయకులు, ఇతర ప్రముఖులు తో కలసి వినాయక వ్రతకల్పం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## నేడు రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ

**పరవాడ, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాంకీ కమర్షియల్ హబ్ సమీపంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి ఆలయం వద్ద మంగళవారం ఉదయం 9.30 గంట నుండి ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ సోమవారం విడుదల చేసిన పత్రిక పర్యటనలో పేర్కొన్నారు. చుట్టు గ్రామాల ప్రజలు, ఫార్మా పరిశ్రమలకు వచ్చే కార్మికులు ఉద్యోగులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.



## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**చింతపల్లి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని చింతపల్లి శ్రీ సాయి కృష్ణ సిమెంట్ ఆధ్వర్యంలో శ్రీ సిమెంట్ సంస్థ టీమ్ సభ్యులు గ్రామ ప్రజలకు 500 మట్టి వినాయక విగ్రహాలను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భం గా జరిగిన కార్యక్రమంలో శ్రీ సిమెంట్ అసిస్టెంట్ మేనేజర్ కసిరెడ్డి లోకేష్ మాట్లాడుతూ, “ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కు సహకరించాలంటే మట్టి వినాయక విగ్రహాలనే వినియోగించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పర్యా వర ణానికి తీవ్రమైన హానిని కలిగి స్తాయి. మట్టి విగ్రహాలను నదుల్లో లేదా చెరువుల్లో నిమజ్జనం చేసినా అవి కరిగి మళ్లీ మట్టిలో కలిసి పోతాయి. ఈ విధంగా పర్యా వరణానికి ఎలాంటి నష్టం కలగదు” అని వివరించారు. అలాగే గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతగా మట్టి వినాయక విగ్రహాలను వినియో గించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ బి దిలీప్, పూర్ణ చంద్ర, కె. దిలీప్,, సాయికృష్ణ జనరల్ స్టోర్ యజమాని నాగేంద్ర సాయి తది

### జిల్లాలో విస్తృతంగా

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** జిల్లావ్యాప్తంగా అవసరమైన యూరియా అమ్మకములు పర్యవేక్షించుటకు ప్రత్యేక టీములను నియమించి రైతులందరకు యూరియా అందించేందుకు చర్యలు చేపట్టమని జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వరి పంటలో 54 4 65 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను ఇప్పటివరకు 26000హెక్టార్లలో వరి నాట్లు వేయడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ మాసం చివరకు 54500 హెక్టార్లలో నాట్లు పూర్తవుతాయని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నేటి వరకు 27 0 6 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఇంకనూ 4 000టన్నుల అవసరమే ఉన్నదని నివేదిక సమర్పించామని అన్నారు. ప్రస్తుతానికి జిల్లాలో యూరియా కొరత లేదని తెలియజేశారు.

### తెదేపాను అరకు పార్లమెంట్‌లో

## పటిష్టం చేయండి

### పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన రాష్ట్రమంత్రి, అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్.



**చింతపల్లి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** అరకు పార్లమెంటు నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ ను మరింత బలో పేతం చేసే దిశగా ఆ పార్టీ అధినాయకత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన అరకు పార్లమెంట్ నియోజ కవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాడేరు నియోజక వర్గానికి చెందిన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి సహా చింతపల్లి, జికె వీధి, కొయ్యూ రు, జి. మాడు గుల, పాడేరు మండలాలకు చెందిన పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భం గా అరకు పార్లమెంట్ పరిధిలో పలువురికి పార్టీలో కొన్ని పదవులకు నాయకులను ఎంపిక చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అరకు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో తెలుగు దేశం పార్టీ ని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాడేరు నియోజకవర్గానికి చెందిన నాయకులంతా గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్య దర్శులు బొర్రా నాగరాజు, ఎంవివి ప్రసాద్, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలుపర్తి గోవింద్ మాస్టర్, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగ భూషణం , బొర్రా విజయ రాణి, పాడేరు చింతపల్లి పీఏ సి ఎస్ చైర్మన్ లు డి వెంకట రమణ, గెమ్మెల అబ్బాయి నాయుడు, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు రోబ్బా యశ్వం త్, డైరెక్టర్లు సేవ ఈశ్వరమ్మ, చెన్నకేశవ నాయుడు, ఐ టి డి పి అధ్యక్షుడు మహేంద్ర, ఐదు మండలాలకు చెందిన మండల అధ్యక్షులు కిల్లో పూర్ణ చంద్రరావు, పొత్తూరు కొండలరావు, చంద్రరావు, వంతల కొండలరావు, లగిసపల్లి సర్పంచ్ పార్వతి, పాడేరు మాజీ ఎంపీపీ వెంకట రమణ, సుబ్బలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల క్రీడా పోటీలు ప్రారంభం




**అరకులోయ, ఆగస్టు 27, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో క్రీడా పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. నేషనల్ స్పోర్ట్స్ డే ను పురస్కరించుకొని క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. విశాఖపట్నం మై భారత్, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా వాలీబాల్, కబడ్డీ, షటిల్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నాయి. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈనెల 29వ తేదీన బహుమతులు ప్రధానం చేస్తామని కళాశాల పిడి అప్పారావు, స్పోర్ట్స్ ఇన్చార్జి పి. నాగబాబు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండబాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ వై. విజయలక్ష్మి, ఎం. అనిత కుమారి, అధ్యాపకులు డాక్టర్ కృష్ణమోహన్, గణేష్, రాజు, లచ్చన్న, కామేశ్వర రావు, సోంబాబు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అడప వలసలో ఏకగ్రీవంగా పీసా ఎన్నిక



**డుంబ్రిగుడ, ఆగస్టు 25, మేజర్ న్యూస్:** మండలంలోని సాగర పంచాయతీ అడపవలస గ్రామంలో పీసా కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా పీసా కమిటీ ఉపాధ్యక్షుడిగా టి. సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రామ్మూర్తిని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని అధికారికంగా పీస కమిటీ ఎన్నికల అధికారిని ధృవపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ వంతంగా “పీసా” ఎన్నికలు

### ఎం పి డి ఓ ..సీతా మహాలక్ష్మి



**చింతపల్లి, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** చింతపల్లి మండలం లో 14 గ్రామ పంచాయతీలలో పెసా కమిటీ ఎన్నికలు విజయ వంతంగా జరిగాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సీతామహాలక్ష్మి తెలిపారు ఈ మేరకు . తాజంగి, ఎర్రవరం పంచాయతీలలో క్వారమ్ లేక వాయిదా పడ్డాయని. మిగతా గ్రామాల్లో ఉపాధ్యక్షులు, కార్య దర్శులు ఎన్నికయ్యారన్నారు. ఈ మేరకు గొందిపాకల లో ఉపాధ్యక్షుడిగా(వైస్ ప్రెసిడెంట్) వనుము రామరాజు, కార్యదర్శిగా బౌడు జోగిరాజు, చౌడుపల్లిలో ఉపాధ్యక్షుడిగా కే కృష్ణ కార్యదర్శిగా గెమ్మెలి అప్పలస్వామి, లోతుగెడ్డలో సాగిన శ్రీ రాములు - కల్యాణం ప్రసాద్ బాబు, ఎర్రబొమ్మలలో బీరా హరి బాబు - వెలుసూరి సింహా చలం, రోలంగిలో తాంబిలి కామరాజు - కుమ్మరి భవాని బాబు, రాజేంద్రపురంలో కొర్ర గోపాలరావు - జర్తా పోతు రాజు, బౌడలో గడుతురి రాంబాబు - కోర్రా సన్యా సిరావు, కొమ్మంగిలో తాంబిలి దేవయ్య - వనుము వేమన్న పడాల్, పెదబరడలో కే. దారబాబు - దొంగబంటి వెంకట గిరిబాబు, చిన్నగెడ్డలో కొర్ర మోహనరావు - వంతల బాలకృష్ణ, అంజలి శనివారం పంచాయితీ లో వైస్ ప్రెసిడెంట్ గా లకే చిన రామ స్వామి , కార్యదర్శిగా పి. రమేష్ నాయుడు లు విజయం సాధించారని ఎంపిడివో తెలిపారు.

## 13వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా 13 వార్డు పరిధిలో కార్పొరేటర్ కెల్లా సునీతసత్యనారాయణ,టిడిపి వార్డ్ అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు, జనసేన అధ్యక్షులు నీలి.పైడిరాజు బిజెపి మండల కన్వీనర్ సతీష్, 6650 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కార్పొరేటర్ సునీత సత్యనారాయణ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ పరంగా మరింత ముందుకు వెళుతుందని అందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1.45 కోట్ల రేషన్ కార్డులను క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డులుగా అప్‌గ్రేడ్ చేసిందనీ,క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి కుటుంబ వివరాలు, వస్తువుల హక్కులు, రేషన్ చరిత్ర చూడవచ్చునని, ఈ స్మార్ట్ రేషన్ కార్డుల వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడానికి మరింత సులువుగా ఉంటుందని వృద్ధులు, దివ్యాంగులుకు అవసరమైన రేషన్ సరుకులు ఇంటి వద్దకే డెలివరీ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వీఆర్వోలు వార్డు కార్యదర్శి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు రమణి, బీసీ సెల్ అధ్యక్షులు వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ

### – కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్



**ఆరిలోవ, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10 వ వార్డు లో నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని సుందర్ నగర్ లో రేషన్ డిపో నెంబర్, 227,లో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులుకు అందజేశారు. ఈకార్యక్రమంలో 10 వ వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, బీజేపీ ప్రెసిడెంట్ :దొంతల రమణ, జెనసేన ప్రెసిడెంట్, బండి రాజారమేష్, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్, యూనిట్ ఇంచార్జిలు, చనుమోలు శ్రీనివాస్, బుగత తాత రావు,చోడు గంజి అప్పలనాయుడు, దొంగ నరేష్,మహిళా నాయకులు కిల్లం పల్లి రమణి, సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు తదితరులు సంఖ్యలో పాల్గున్నారు.

## సెప్టెంబర్ 1 నుంచి తప్పకుండా ఈ-ఆఫీస్ ద్వారానే ఫైళ్లను సమర్పించాలి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** పరిపాలనా పరమైన సౌలభ్యం నిమిత్తం సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అన్ని రకాల ఫైళ్లను ఈ-ఆఫీస్ విధానంలోనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు ఇప్పటికే ప్రత్యేక లాగిన్లు ఇచ్చామని, వాటి ద్వారా ఫైళ్లను ఆన్లైన్ మోడ్ లోనే పంపించాలని నిర్దేశించారు. పాత పద్ధతిలో ఫైళ్లను పంపితే అనుమతించబోనని కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం పీజీఆర్ఎస్ అనంతరం అధికారులకు దీనిపై ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆయా శాఖల పరిధిలోని జీవోలు, మోమోలు, ఇతర అంశాలను ఈపీటీఎస్ (Electronic Performance and Tracking Systems) డాక్యుమెంట్ల రూపంలో అప్లోడ్ చేయాలని సూచించారు. ఐ.గాట్ కర్మయోగి సర్టిఫికేట్ కోర్సులను చేయాలని, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల నివేదికలను సమర్పించాలని చెప్పారు

## పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకుందాం

### మట్టి వినాయక ప్రతిమలను పంచిపెట్టిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ - కార్యక్రమంలో భాగస్వామ్యమైన పీసీబీ మెంబర్ పంచకర్ల సందీప్, జేసీ కె. మయూర్ అశోక్



**విశాఖపట్టణం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** పర్యావరణానికి హాని చేయని విధంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకుందామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సౌజన్యంతో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమలను సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ పంచకర్ల సందీప్, జేసీ కె. మయూర్ అశోక్ లతో కలిసి కలెక్టర్ అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పొల్యూషన్ బోర్డులు జారీ చేసిన నిబంధనలను అందరూ పాటించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితంగా వేడుకలను నిర్వహించుకుందామన్నారు. విగ్రహాల తయారీ, అలంకరణలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడొద్దని సూచించారు. పీవోపీ విధానంలో అలంకరణ, ఇతర ప్రక్రియలను నిర్వహించవద్దన్నారు. చెరువులు, కాలువలు కలుషితం కాకుండా విగ్రహం పెట్టిన చోటే నిమజ్జనం చేసే విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. వాయు, శబ్ద, జల కాలుష్యం లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొందామని పీసీబీ మెంబర్, జిల్లా కలెక్టర్, జేసీ పిలుపునిచ్చారు. ఇన్ఛార్జి డీఆర్వో సత్తిబాబు, పీసీబీ ఈఈ ముకుందరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు




**విశాఖపట్టణం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** మెగాస్టార్ చిరంజీవి గారి స్ఫూర్తితో ఆయన 70వ జన్మధినాన్ని పురస్కరించుకుని అమెరికాలో ఉన్న ప్రవాసులు సుమారు 700 మంది రక్తదానం చేసారు. అమెరికాలో దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో రెడ్ క్రాస్ సహకారంతో ఆప్త ఆద్వర్యంలో ప్రెసిడెంట్ శ్రీ మధు ఉల్లి గారు, శ్రీ సప్తగిరీష్ ఇందుల గారు,శ్రీ సంతోష్ యాతం గారు, శ్రీ సునీల్ నల్లల మరియు ఆప్తా కార్యవర్గం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిన్నేసోట, టెక్సాస్, న్యూజెర్సీ, వాషింగ్టన్, ఒహాయో, కాలిఫోర్నియా, వర్జీనియా రాష్ట్రాల్లోని అనేక నగరాల్లో రక్తధాన శిభిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ గారి అభిమానులు, ఆప్తా సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భారతదేశంలో ఉన్నప్పుడు అనేక సార్లు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో రక్తం ఇచ్చిన్న తమ అనుభవాలని పంచుకున్నారు. అమెరికాలో కూడా రక్తదానం చేయడం ఆనందంగా ఉందని తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ సంధర్భంగా సామాజిక సేవ చేయడానికి ఆయన బ్లడ్ బ్యాంక్ స్తాపించడమే కాకుండా ప్రచార కర్తగా ప్రచారం చేసి రక్తదానం మీద అవగాహన కల్పించి లక్షలాది మంది ప్రాణాలు కాపాడంలో ఆయన పాత్ర మరువలేనిదని చిరంజీవి గారి సామాజిక సేవలని కొనియాడారు.

అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా) సంస్త స్తాపించిన 2008 నాటి నుండి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు. 2008 నుండి ఇప్పటి వరకు దాదాపు ఇరవై కోట్ల రూపాయల స్కాలషిప్స్ ని తెలుగు రాష్ట్రాలోని నిరు పేద విద్యార్థులకు అందించిన ఆప్త, అలాగే ఎన్నో మెడికల్ క్యాంప్స్ ఉచితంగా నిర్వహిస్తూ అమెరికా, ఇండియా లో రక్త దాన శిబిరాలు కూడా నిర్వహిస్తున్న ఆప్త ప్లాటినం సీల్ అఫ్ ట్రాన్సపరెన్సీ గుర్తింపు ని గైడ్ స్టార్ సంస్థ నుండి అందుకుంది. ఇప్పటికే సంస్త సభ్యులు కొన్ని వేల యూనిట్స్ రక్త దానం చేసి ఎన్నో ప్రాణాలు నిలబెట్టి ఆప్త అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచింది.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు నగర మేయర్ శ్రీకారం





**విశాఖపట్టణం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ 53, 55 వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు ,ఆయా అవార్డు కార్పొరేటర్లు బర్కత్ ఆలీ, కరజాడ వెంకట నాగ శశికళతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో రాష్ట్రంలోనే మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ముందువరసలో ఉందన్నారు. పార్టీలకతీతంగా వార్డుల అభివృద్దే ధ్యేయంగా విశాఖ నగరాభివృద్ధి జరుగుతుందన్నారు. 53, 55 వార్డులలో జీవీఎంసీ నిధులతో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించేందుకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 53 వ వార్డు శివనగర్ తదితర ప్రాంతాలలో స్మశాన వాటిక, రోడ్లు, కాలువలు నిర్మాణానికి సుమారు రూ.191.95 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసామని, అలాగే 55వ వార్డులో సుమారు 38 లక్షలతో ధర్మానగర్లోని కమ్యూనిటీ హాలు (2 వ అంతస్తు) వి యం ఆర్ డి ఎ బిల్డింగ్ పక్కన నిర్మించిన కమిటీ హాల్ ను ప్రారంభించామని, అలాగే సుమారు 145 లక్షల వ్యయంతో పార్కులు లోని గ్రీన్ బెల్టు, జిమ్ము, పిల్లల ఆట వస్తువులు, కమ్యూనిటీ హాల్స్ తదితర పనుల నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేసామని మేయర్ తెలిపారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అలాగే ఉత్తర నియోజకవర్గం లోని 53, 55 వార్డులలో పలు ప్రారంభోత్సవాలు ,శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ఉత్తర నియోజవర్గంలోని అన్ని వార్డులను సమదృష్టితో అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం వార్డు ప్రెసిడెంట్లు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ రాము, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.